అథ షష్ఠోఽధ్యాయః

అతీతానంతరాధ్యాయాంతే ధ్యానయోగస్య సమ్యగ్దర్శనం ప్రతి అంతరంగస్య సూత్రభూతాః శ్లోకాః స్పర్శాన్ కృత్వా బహిః (5-27) ఇత్యాదయః ఉపదిష్టాః। తేషాం వృత్తిస్థానీయః అయం షష్ఠః అధ్యాయః ఆరభ్యతే। తత్ర ధ్యానయోగస్య బహిరంగం కర్మ ఇతి యావద్ ధ్యానయోగారోహణసమర్థః తావద్ గృహస్థేన అధికృతేన కర్తవ్యం కర్మ ఇతి అతః స్తౌతి అనాశ్రితః (6-1) ఇతి॥

పూర్వపక్షము : నను కిమర్థం ధ్యానయోగారోహణసీమాకరణం యావతా అనుష్ఠేయం ఏవ విహితం కర్మ యావజ్జీవమ్? న॥

సిద్ధాంతము : ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే (6-3) ఇతి విశేషణాద్ ఆరూఢస్య చ శమేన ఏవ చ సంబంధ కరణాత్। ఆరురుక్షోః ఆరూఢస్య చ శమః కర్మ చ ఉభయం కర్తవ్యత్వేన అభిప్రేతం చేత్ స్యాత్ తదా ఆరురుక్షోః ఆరూఢస్య చ ఇతి శమకర్మవిషయభేదేన విశేషణం విభాగకరణం చ అనర్థకం స్యాత్॥

పూర్వపక్షము : తత్ర ఆశ్రమిణాం కశ్చిద్ యోగం ఆరురుక్షుః భవతి, ఆరూఢః చ కశ్చిద్, అన్యే న ఆరురుక్షవో న చ ఆరూఢాః। తాన్ అపేక్ష్య ఆరురుక్షోః ఆరూఢస్య చ ఇతి విశేషణం విభాగకరణం చ ఉపపద్యతే ఏవ ఇతి చేత్ న॥

సిద్ధాంతము : (సంగ్రహము) తస్య ఏవ ఇతి వచనాత్, పునః యోగగ్రహణాత్ చ।

గడచిన వెనుకనే ఉన్న (5 వ) అధ్యాయమునకు చివర ధ్యాన యోగమునకు సూత్రములు అనదగిన మూడు శ్లోకములను, స్పర్శాన్ కృత్వా బహిః -- అని మొదలయ్యే వాటిని భగవానుడు ఉపదేశించెను. పరమాత్మసాక్షాత్కారమునకు ధ్యానయోగము అంతరంగసాధనము. ఆ శ్లోకములకు వివరణరూపమైన ఈ ఆరవ అధ్యాయము ఆరంభించబడుతోంది. అది యట్లుండ, ధ్యానయోగమునకు కర్మ బహిరంగసాధనము గనుక, ధ్యానయోగమును అధిరోహించుటకు సమర్థుడయ్యేంత వరకు కర్మాధికారము గల గృహస్థుడు (కర్తవ్య)కర్మను చేయవలెను. కావుననే, భగవానుడు అనాశ్రితః అంటూ కర్మయోగమును స్తుతిస్తున్నాడు (ఏది స్తుతించబడునో, అది విధించబడును).

జీవించి యున్నంత వరకు వేదవిహితమైన కర్మను చేయవలెనని నిశ్చితమై యుండగా, కర్మకు ధ్యానయోగమును అధిరోహించుట అనే హద్దును ఏర్పరచుటకు కారణమేమి? అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, ధ్యానయోగమునధిరోహించగోరే ముని (మననశీలుడు) కి కర్మయోగము సాధనమని చెప్పబడుచున్నది అని భగవానుడు కర్మయోగమును అధిరోహించగోరువానికి ప్రత్యేకించి (అధిరోహించినవానినుండి విడదీసి) చెప్పినాడు. పైగా, అధిరోహించినవానికి శమము (కర్మత్యాగము) తో మాత్రమే సంబంధమని కూడ భగవానుడు చెప్పినాడు. అధిరోహించగోరువానికి, అధిరోహించినవానికి కూడ శమము, కర్మ రెండు కూడ కర్తవ్యమని భగవానుని అభిమతమైనచో అప్పుడు, ఆధిరోహించగోరువానికి మరియు అధిరోహించినవానికి అని ప్రత్యేకించి చెప్పుట, ఒకనికి శమము మరియొకనికి కర్మ వేర్వేరు కర్తవ్యములనియు విడదీసి చెప్పుట కూడ నిరర్థకమగును.

ఆ లోకవ్యవహారమునందు ఒకడు ధ్యానయోగమును అధిరోహించగోరువాడు కాగా, మరియొకడు అధిరోహించినవాడు అగును. ఇతరులు అధిరోహించగోరువారు గాని, అధిరోహించిన వారు గాని కారు. ఆ ఇతరులను ఉద్దేశించి, అధిరోహించగోరువానికి మరియు అధిరోహించినవానికి అనే విశేషణము (ప్రత్యేకించి చెప్పుట) మరియు శమకర్మలను విడదీసి విధించుట కూడ యుక్తియుక్తమే యగును అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, భగవానుడు తస్య ఏవ (వానికి మాత్రమే) అని చెప్పుటయే గాక, యోగమ్ ఆరురుక్షోః, యోగారూఢస్య అని

(వివరణము) యోగారూఢస్య (6-3) ఇతి యః ఆసీత్ పూర్వం యోగమ్ ఆరురుక్షుః తస్య ఏవ ఆరూఢస్య శమః ఏవ కర్తవ్యం కారణం యోగఫలం ప్రతి ఉచ్యతే ఇతి। అతో న యావజ్జీవం కర్తవ్యత్వప్రాప్తిః కస్యచిద్ అపి కర్మణః। (సంగ్రహము) యోగవిభ్రష్టవచనాత్ చ। (వివరణము) గృహస్థస్య చేత్ కర్మిణో యోగో విహితః షష్ఠే అధ్యాయే సః యోగవిభ్రష్టః అపి కర్మగతిం కర్మఫలం ప్రాప్నోతి ఇతి తస్య నాశాశంకా అనుపపన్నా స్యాత్। అవశ్యం హి కృతం కర్మ కామ్యం నిత్యం వా మోక్షస్య నిత్యత్వాదనారభ్యత్వే స్వం ఫలం ఆరభతే ఏవ। నిత్యస్య చ కర్మణో వేదప్రమాణావబుద్ధత్వాత్ ఫలేన భవితవ్యం ఇతి అవోచామ, అన్యథా వేదస్య ఆనర్థక్యప్రసంగాద్ ఇతి। న చ కర్మణి సతి ఉభయవిభ్రష్టత్వవచనం అర్థవత్। కర్మణో విభ్రంశకారణానుపపత్తేః॥

పూర్వపక్షము : కర్మ కృతమ్ ఈశ్వరే సన్న్యస్య ఇతి అతః కర్తరి కర్మ ఫలం న ఆరభతే ఇతి చేత్ న॥

సిద్ధాంతము : ఈశ్వరే సన్న్యాసస్య అధికతరఫలహేతుత్వోపపత్తేః॥

పూర్వపక్షము : (సంగ్రహము) మోక్షాయైవేతి చేత్। (వివరణము) స్వకర్మణాం కృతానామ్ ఈశ్వరే న్యాసో మోక్షాయ ఏవ న ఫలాంతరాయ। యోగసహితో యోగాత్ చ విభ్రష్ట ఇతి అతః తం ప్రతి నాశాశంకా యుక్తా ఏవ ఇతి చేత్. న॥

యోగపదమును ఆవృత్తి చేసినాడు. యోగారూఢస్య (యోగమునధిరోహించిన వానికి) అనే శ్లోకమునందు, ముందుగా ఎవడైతే ధ్యానయోగమును అధిరోహించగోరునో, ఆతనికే (తస్య ఏవ) అధిరోహించిన పిదప కర్మసన్న్యాసము మాత్రమే కర్తవ్యమనియు, అదియే యోగమునకు ఫలమైన ఆత్మసాక్షాత్కారమునకు సాధనమనియు చెప్పబడుచున్నది. కావున, ఏ కర్మ కైనను (నిత్య మైననూ) జీవించి ఉన్నంతవరకు చేయాలి అనే విధి ప్రాప్తము కాదు. శమ-కర్మల సముచ్చయము సరి గాదనుటకు ఇంకో హేతువు యేమంటే, భగవానుడు యోగభ్రష్టుని గురించి చెప్పినాడు. ఆరో అధ్యాయంలో కర్మలను చేస్తున్న గృహస్థునకే ధ్యానయోగము కూడా (కర్మసముచ్చితముగా) విధించబడే పక్షంలో, అట్టివాడు ధ్యానయోగమునుండి జారిపోయినా కర్మలచే పొందబడే కర్మఫలమును పొందితీరును గనుక, అట్టివాడు వినాశమును పొందుననే ఆశంకయే అసంగతమగును. ఎందుకంటే, చేయబడిన కర్మ కామ్యకర్మ అయినా, నిత్యకర్మ అయినా, తన ఫలమును ఖచ్చితముగా ఉత్పన్నము చేయును. మోక్ష మైతే నిత్యసిద్ధము గనుక కొత్తగా ఉత్పన్నమయ్యేది కాదు. వేదమనే ప్రమాణము వలన తెలియబడేది గనుక నిత్యకర్మకు కూడా నిశ్చితముగా ఫలము ఉండునని మేము చెప్పియున్నాము. నిత్యకర్మకు ఫలము లేదన్నచో, వేదము నిరర్థకమనే నిర్ణయము వచ్చిపడును. కర్మ ఉంటూ ఉండగా, (ధ్యానము, కర్మ అనే) రెండింటికీ చెడినవాడు అగుననే మాట అర్థవంతము కాదు. ఎందుకంటే, (సముచ్చయపక్షంలో) కర్మనుండి జారిపోవుటకు యుక్తియుక్తమగు కారణమేదీ లేదు.

కర్మ ఈశ్వరునియందు సమర్పించి చేయబడినది గనుక, ఆ కర్మ కర్తయందు ఫలమును ఉత్పన్నము చేయదు (కావున, సముచ్చయపక్షమునందు కూడా యోగభ్రష్టత్వవచనము పొసగును) అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, ఈశ్వరునియందు సమర్పించుట మరింత అధికమగు ఫలమునకు హేతువగుట యుక్తముగా నుండును.

అట్టి కర్మ మోక్షము కొరకు మాత్రమే అన్నచో --. అంటే, వ్యక్తి తన కర్తవ్యకర్మను చేసి ఈశ్వరునియందు సమర్పించుట మోక్షము కొరకు మాత్రమే సమర్థమగును గాని, ఇంకో ఫలము కొరకు కాదు. కర్మయోగధ్యానయోగసముచ్చయముతో కూడియున్న ఒకానొక గృహస్థుడు కర్మయోగమును విడిచి ధ్యానయోగమును పట్టుకోలేక యోగమునుండి భ్రష్టుడగుట సంభవమే. కావున, వానిని గురించి వినాశము (పురుషార్థ-అయోగ్యత) ను పొందుననే ఆశంక యుక్తమే అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము : ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః (6-10), బ్రహ్మచారివ్రతే స్థితః (6-14) ఇతి కర్మసన్న్యాసవిధానాత్। న చ అత్ర ధ్యానకాలే స్త్రీసహాయత్వాశంకా, యేన ఏకాకిత్వం విధీయతే। న చ గృహస్థస్య నిరాశీరపరిగ్రహః ఇత్యాదివచనమ్ అనుకూలమ్, ఉభయవిభ్రష్టప్రశ్నానుపపత్తేః చ।।

పూర్వపక్షము : అనాశ్రితః (6-1) ఇతి అనేన కర్మిణః ఏవ సన్న్యాసిత్వం యోగిత్వం చ ఉక్తం ప్రతిషిద్ధం చ నిరగ్నేః అక్రియస్య చ సన్న్యాసిత్వం యోగిత్వం చ ఇతి చేత్, న।।

సిద్ధాంతము : (సంగ్రహము) ధ్యానయోగం ప్రతి బహిరంగస్య సతః కర్మణః ఫలాకాంక్షాసన్న్యాసస్తుతిపరత్వాత్। న కేవలం నిరగ్నిః అక్రియః ఏవ సన్న్యాసీ యోగీ చ। కిం తర్హి? కర్మీ అపి కర్మఫలాసంగం సన్న్యస్య కర్మయోగమ్ అనుతిష్ఠన్ సత్త్వశుద్ధ్యర్థం సః సన్న్యాసీ చ యోగీ చ భవతి ఇతి స్తూయతే। న చ ఏకేన వాక్యేన కర్మఫలాసంగసన్న్యాసస్తుతిః చతుర్థాశ్రమప్రతిషేధః చ ఉపపద్యతే। న చ ప్రసిద్ధం నిరగ్నేః అక్రియస్య పరమార్థసన్న్యాసినః శ్రుతిస్మృతిపురాణేతిహాసయోగశాస్త్రవిహితం సన్న్యాసిత్వం యోగిత్వం చ ప్రతిషేధతి భగవాన్।।

(సంగ్రహము) స్వవచనవిరోధాత్ చ। (వివరణము) సర్వకర్మాణి మనసా సన్న్యస్య నైవ కుర్వన్న కారయన్నాస్తే

ఏలయనగా, ఏకాంతమునందుండువాడు, నిగ్రహించబడిన మనస్సు-దేహము గలవాడు, బ్రహ్మచారియొక్క వ్రతమునందు నిలిచియున్నవాడు అంటూ భగవానుడు కర్మసన్న్యాసమును విధిస్తున్నాడు. గృహస్థుడు ధ్యానం చేసేటప్పుడు భార్య తోడు అవసరమగునేమో అనే అశంకయైతే ఈ సందర్భములో లేదు. కాబట్టి, ఆ ఆశంకను నివారించుటకై ఏకాంతవాసము విధించబడుట లేదు. (ప్రాప్తము కానిది నిషేధించబడదు గనుక, ఏకాకీ అనే వచనము కర్మసన్న్యాసమును మాత్రమే నిశ్చయించును). పైగా, కోరికలు లేనివాడు, పరిగ్రహము (భోగసాధనములను ప్రోగు చేయుట) లేనివాడు అనే విశేషణములు గృహస్థునకు అనుకూలము కావు. మరియు, గృహస్థునకు కర్మ ఉంటుంది గనుక ఉభయభ్రష్టుడగుననే ఆశంక అసంగతము గనుక, శమకర్మల సముచ్చయము పొసగదు.

అనాశ్రితః (కర్మఫలమును ఆశ్రయించనివాడు) అనే శ్లోకము కర్మలు చేసే గృహస్థునకే సన్న్యాసిభావమును మరియు యోగిభావమును కూడ చెప్తోంది (శమకర్మల సముచ్చయము). పైగా, ఆ శ్లోకము అగ్నులు లేనివానికి, కర్మలను చేయనివానికి సన్న్యాసిభావము, యోగిభావము ఉండవని కూడా చెప్తోంది, అన్నచో అది సరిగాదు.

ఏలయనగా, ధ్యానయోగమునకు బహిరంగసాధనమైన కర్మయొక్క ఫలమునందలి ఆసక్తిని విడిచిపెట్టుటను స్తుతించుటయే ఆ వాక్యమునకు తాత్పర్యము. అగ్నులను, కర్మలను విడిచిపెట్టినవాడు మాత్రమే సన్న్యాసి, యోగి కాడు. మరియేమి? కర్మను చేసే గృహస్థుడు కూడా కర్మల ఫలమునందలి ఆసక్తిని విడిచిపెట్టి (ఆ విధముగా) అంతఃకరణశుద్ధికై కర్మయోగమును అనుష్ఠించువాడైనచో, ఆతడు సన్న్యాసి మరియు యోగి కూడా అంటూ ఆ వాక్యము అట్టి కర్మయోగిని స్తుతిస్తోంది. ఒకే వాక్యము కర్మల ఫలమునందలి ఆసక్తిని విడిచిపెట్టుటను స్తుతించుట, మరియు నాల్గవదియగు సన్న్యాసాశ్రమమును నిషేధించుట అనే రెండు పనులను చేయుట యుక్తియుక్తము కాదు (వాక్యభేదమనే దోషము). అగ్నులను, కర్మలను విడిచిపెట్టిన అసలు-సిసలు సన్న్యాసియొక్క సన్న్యాసిభావమును మరియు (ధ్యాన)యోగిభావమును భగవానుడు నిషేధించుట లేదు. అట్టి పరమార్థసన్న్యాసమును శ్రుతులు, స్మృతులు, పురాణములు, ఇతిహాసములు, యోగశాస్త్రములు విధిస్తున్నాయి.

ఇంతేగాక, ఆ సన్న్యాసమును నిషేధించుట భగవానునకు స్వవచనవ్యాఘాతమే యగును. ఎందుకంటే, సకలకర్మలను మనస్సుచే సన్న్యసించి దేనినైననూ చేయకుండా,

(5-13), మౌనీ సంతుష్టో యేన కేనచిత్, అనికేతః స్థిరమతిః (12-19), విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్స్పృహః (2-71), సర్వారంభపరిత్యాగీ (12-16) ఇతి చ తత్ర తత్ర భగవతా స్వవచనాని దర్శితాని। తైః విరుధ్యేత చతుర్థాశ్రమప్రతిషేధః॥

తస్మాద్ మునేః యోగమ్ ఆరురుక్షోః ప్రతిపన్నగార్హస్థ్యస్య అగ్నిహోత్రాది ఫలనిరపేక్షమ్ అనుష్ఠీయమానం ధ్యానయోగారోహణసాధనత్వం సత్త్వశుద్ధిద్వారేణ ప్రతిపద్యతే। ఇతి చ సః సన్న్యాసీ చ యోగీ చ ఇతి స్తూయతే ---

చేయించకుండా దేహమునందు ఉండును; మౌనము గలవాడు, ఏదో ఒకదానితో సంతోషమును పొందువాడు, నివాసగృహము లేనివాడు; స్థిరమైన అంతఃకరణము గలవాడు; ఏ మానవుడైతే సకలకామనలను విడిచిపెట్టి లాలస లేనివాడై సంచరించునో; సకలములైన కర్మలను విడిచిపెట్టిన వాడు అంటూ (గీతయందు) అక్కడక్కడ భగవానుడు స్వయముగా నిరూపించిన వచనములు గలవు. నాల్గవదియగు సన్న్యాసాశ్రమమును ఈ శ్లోకము నిషేధిస్తోంది అంటే, ఆ వాక్యములతో విరోధము వచ్చిపడును.

కావున, గృహస్థాశ్రమమును స్వీకరించిన సాధకుడు ముని (కర్మఫలత్యాగి) యై ధ్యానయోగమును అధిరోహించగోరి అగ్నిహోత్రము-వైశ్వదేవము మొదలైన కర్మను ఫలాపేక్ష లేకుండా అనుష్ఠిస్తే, ఆ కర్మ చిత్తశుద్ధి ద్వారా ధ్యానయోగమును అధిరోహించే సాధనమగును. ఇందువలన, అట్టి గృహస్థుడే సన్న్యాసి మరియు యోగి కూడా అని స్తుతించబడుచున్నాడు --

శ్రీభగవానువాచ । అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్న చాక్రియః ॥ 1

శ్రీకృష్ణ భగవానుడు ఇట్లు పలికెను --- ఎవడైతే కర్మఫలమును ఆశ్రయించనివాడై కర్తవ్యమగు కర్మను చేయునో అట్టివాడు సన్న్యాసి మరియు యోగి కూడా అగును. కేవలము అగ్నులు లేనివాడు, కర్మలను చేయనివాడు మాత్రమే సన్న్యాసి, యోగి కాడు. (అగ్నులను విడిచిపెట్టి కర్మలను మానివేసినంత మాత్రాన ఎవ్వడైననూ సన్న్యాసి, యోగి అయిపోడు).

అనాశ్రితో న ఆశ్రితః **అనాశ్రితః**। కిమ్? **కర్మఫలం** కర్మణః ఫలం యత్ తద్ అనాశ్రితః, కర్మఫలతృష్ణారహితః ఇతి అర్థః। యో హి కర్మఫలతృష్ణావాన్ సః కర్మఫలమ్ ఆశ్రితో భవతి। అయం తు తద్విపరీతః। అతః అనాశ్రితః కర్మఫలమ్। ఏవంభూతః సన్ కార్యం కర్తవ్యం నిత్యం కామ్యవిపరీతమ్ అగ్నిహోత్రాదికం **కరోతి** నిర్వర్తయతి, యః కశ్చిద్ ఈదృశః కర్మీ సః కర్మ్యంతరేభ్యో విశిష్యతే ఇతి ఏవమ్ అర్థమ్ ఆహ స సన్న్యాసీ చ యోగీ చ ఇతి॥

సన్న్యాసః పరిత్యాగః, సః యస్య అస్తి సః సన్న్యాసీ చ యోగీ చ। యోగః చిత్తసమాధానమ్, సః యస్య అస్తి సః యోగీ చ ఇతి ఏవంగుణసంపన్నః అయం మంతవ్యః। న కేవలం నిరగ్నిః అక్రియః ఏవ సన్న్యాసీ యోగీ చ ఇతి మంతవ్యః। నిర్గతాః

ఆనాశ్రితుడు అంటే ఆశ్రయించనివాడు. దేనిని? కర్మకు ఫలమేది గలదో దానిని ఆశ్రయించనివాడు, అంటే కర్మయొక్క ఫలమునందు తృష్ణ లేనివాడు అని యర్థము. ఎందుకంటే, ఎవడైతే కర్మయొక్క ఫలమునందు తృష్ణ గలవాడో, అట్టివాడు కర్మఫలమును ఆశ్రయించినవాడు అగును. ఈతడైతే దానికి విరుద్ధము. కావున, కర్మఫలమును ఆశ్రయించనివాడు. ఇట్టివాడై కర్తవ్యమగు నిత్యకర్మను చేయును. అంటే, కామనతో చేసే కర్మలకు విరుద్ధమగు అగ్నిహోత్రము-వైశ్వదేవము మొదలైన నిత్యకర్మను చేయును. ఎవడైతే ఈ విధముగా కర్మను చేయునో అట్టివాడు ఇతర (కామ్యకర్మలను చేసే) కర్మరులకంటె గొప్పవాడు, అనే ఈ విషయమును చెప్పగోరి, స సన్న్యాసీ చ యోగీ చ -- అని భగవానుడు చెప్పున్నాడు.

సన్న్యాసమంటే పరిత్యాగము, విడిచిపెట్టుట. అది గలవాడు సన్న్యాసి. యోగమంటే చిత్తసమాధానము (సావధానత). అది గలవాడు యోగి. ఈ కర్మయోగి ఈ రెండు గుణములు గలవాడే అని తెలియవలెను. కేవలము నిరగ్ని, అక్రియుడు మాత్రమే సన్న్యాసి, యోగి అని తలపోయరాదు. కర్మకు అంగములైన

అగ్నయః కర్మాంగభూతాః యస్మాత్ సః నిరగ్నిః। అక్రియః చ అనగ్నిసాధనాః అపి అవిద్యమానాః క్రియాః తపోదానాదికాః యస్య అసౌ అక్రియః।। 1

అవతారిక - పూర్వపక్షము : నను చ నిరగ్నేః అక్రియస్య ఏవ శ్రుతిస్మృతియోగ శాస్త్రేషు సన్న్యాసిత్వం యోగిత్వం చ ప్రసిద్ధమ్। కథమ్ ఇహ సాగ్నేః సక్రియస్య సన్న్యాసిత్వం యోగిత్వం చ అప్రసిద్ధమ్ ఉచ్యతే? ఇతి। న ఏష దోషః।।

సిద్ధాంతము : కయాచిద్ గుణవృత్త్యా ఉభయస్య సంపిపాదయిషితత్వాత్। తత్ కథమ్? కర్మఫలసంకల్పసన్న్యాసాత్ సన్న్యాసిత్వం యోగాంగత్వేన చ కర్మానుష్ఠానాత్ కర్మఫలసంకల్పస్య వా చిత్తవిక్షేపహేతోః పరిత్యాగాద్ యోగిత్వం చ ఇతి గౌణమ్ ఉభయమ్। న పునః ముఖ్యం సన్న్యాసిత్వం యోగిత్వం చ అభిప్రేతమ్ ఇతి ఏతమ్ అర్థం దర్శయితుమ్ ఆహ ---

అగ్నులు ఎవనినుండి తొలగిపోయినవో, అట్టివాడు నిరగ్ని. అగ్ని సాధనము కాని తపస్సు, దానము, తీర్థయాత్ర మొదలైన క్రియలు కూడా ఎవనికి లేవో, అట్టివాడు అక్రియుడు.

అగ్నులు లేనివాడు, ఇతరకర్మలు కూడా లేనివాడు మాత్రమే సన్న్యాసి మరియు యోగి అని శ్రుతిస్మృతులయందు, యోగ శాస్త్రమునందు ప్రసిద్ధము. ఆ ప్రసిద్ధికి విరుద్ధముగా ఇక్కడ అగ్నులను కలిగి క్రియలను చేయువాడు సన్న్యాసి మరియు యోగి అని ఎట్లు చెప్తారు? అన్నచో, ఇది దోషము కాదు.

ఏలయనగా, ఒకానొక గుణవృత్తిచే (గుణమును ఆశ్రయించి చెప్పుట ద్వారా) గృహస్థునియందు సన్న్యాసిత్వము-యోగిత్వము అనే రెండు గుణములను ఆపాదించుట భగవానుని అభిమతము. అది యెట్లు? కర్మఫలముల సంకల్పమును విడిచి పెట్టుట వలన సన్న్యాసిత్వము, కర్మయోగమునకు అంగముగా కర్మలను చేయుట వలన, లేదా చిత్తముయొక్క విక్షేపము (అలజడి) నకు హేతువైన కర్మఫలముల సంకల్పమును విడిచిపెట్టుట వలన యోగిత్వము అని ఈ రెండు గుణవృత్తిచే (త్యాగము, చిత్తసమాధానము అనే గుణముల ద్వారా) కర్మయోగియగు గృహస్థునకు అన్వయించును. అంతేగాని, గృహస్థునకు వాస్తవమైన సన్న్యాసిత్వమును, యోగిత్వమును ఆపాదించుటయందు తాత్పర్యము లేదు. ఈ విషయమును నిరూపించుటకై భగవానుడిట్లు చెప్పుచున్నాడు ---

యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాండవ ।
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ।। 2

పాండుపుత్రుడవగు ఓ అర్జునా! దేనినైతే మహాత్ములు సన్న్యాసమని చెప్పెదరో, అదియే యోగమని తెలియుము. ఎందుకంటే, (ప్రాపంచిక) సంకల్పములను విడిచిపెట్టనివాడు ఎవడైననూ యోగి కాడు.

యం సర్వకర్మతత్ఫలపరిత్యాగలక్షణం పరమార్థసన్న్యాసమ్ ఇతి **ప్రాహుః** శ్రుతిస్మృతి విదః, **యోగం** కర్మానుష్ఠానలక్షణం **తం** పర మార్థసన్న్యాసం **విద్ధి** జానీహి హే **పాండవ**।।

అవతారిక : కర్మయోగస్య ప్రవృత్తిలక్షణస్య తద్విపరీతేన నివృత్తిలక్షణేన పరమార్థసన్న్యాసేన కీదృశం సామాన్యమ్ అంగీకృత్య తద్భావః ఉచ్యతే ఇతి అపేక్షాయామ్ ఇదమ్ ఉచ్యతే -- అస్తి పరమార్థసన్న్యాసేన సాదృశ్యం కర్తృద్వారకం కర్మయోగస్య। యో హి పరమార్థసన్న్యాసీ సః

సకలకర్మలను, వాటి ఫలములను విడిచిపెట్టుటయే అసలైన సన్న్యాసమని శ్రుతిస్మృతులు తెలిసిన పండితులు చెప్తారు. ఓ పాండుపుత్రా! అర్జునా! కర్మలను చేయుట అనే రూపములో ఉండే కర్మయోగము అట్టి సన్న్యాసమేనని తెలుసుకో.

ప్రవృత్తి (కర్మలను చేయుట) రూపములోనుండే కర్మయోగమునకు విరుద్ధమైనది నివృత్తి (కర్మలనుండి విరమించుకొనుట) రూపములోనుండే అసలైన సన్న్యాసము. ఈ రెండింటికీ ఎట్టి సమానధర్మమును స్వీకరించి యోగము సన్న్యాసమేనని చెప్పబడుచున్నది? అనే ఆశంక కలుగగా, ఈ వచనము చెప్పబడుచున్నది -- అసలైన సన్న్యాసముతో కర్మయోగమునకు కర్త ద్వారా పోలిక ఉంది. ఎందుకంటే, ఎవడైతే అసలైన సన్న్యాసియో అట్టివాడు కర్మల

త్యక్తసర్వకర్మసాధనతయా సర్వకర్మతత్ఫలవిషయం సంకల్పం ప్రవృత్తిహేతుకామకారణం సన్న్యస్యతి। అయమ్ అపి కర్మయోగీ కర్మ కుర్వాణః ఏవ ఫలవిషయం సంకల్పం సన్న్యస్యతి ఇతి ఏతమ్ అర్థం దర్శయన్ ఆహ ---

న హి యస్మాత్ **అసన్న్యస్తసంకల్పః** అసన్న్యస్తః అపరిత్యక్తః ఫలవిషయః సంకల్పః అభిసంధిః యేన సః అసన్న్యస్తసంకల్పః। కశ్చన కశ్చిద్ అపి కర్మీ **యోగీ** సమాధానవాన్ భవతి, న స భవతి ఇత్యర్థః। ఫలసంకల్పస్య చిత్తవిక్షేపహేతుత్వాత్। తస్మాద్ యః కశ్చన కర్మీ సన్న్యస్తఫలసంకల్పో భవేత్ సః యోగీ సమాధానవాన్ అవిక్షిప్తచిత్తో భవేత్, చిత్తవిక్షేపహేతోః ఫలసంకల్పస్య సన్న్యస్తత్వాద్ ఇతి అభిప్రాయః। ఏవం పరమార్థసన్న్యాసకర్మయోగయోః కర్తృద్వారకం సన్న్యాససామాన్యమ్ అపేక్ష్య, యం సన్న్యాసమితి ప్రాహుర్యోగం తం విద్ధి పాండవ, ఇతి కర్మయోగస్య స్తుత్యర్థం సన్న్యాసత్వమ్ ఉక్తమ్।। 2

సాధనములను (అగ్ని మొదలగువాటిని) అన్నింటినీ విడిచిపెట్టును. ఆతడు సకలకర్మలకు, వాటి ఫలములకు చెందిన సంకల్పమును విడిచిపెట్టును. ప్రవృత్తికి కారణమయ్యే కామనకు మూలము సంకల్పమే. ఈ కర్మయోగి కూడా కర్మను చేస్తూనే ఫలమునకు చెందిన సంకల్పమును విడిచిపెట్టును, అనే ఈ విషయమును నిరూపించువాడై భగవానుడు ఇట్లు చెప్పున్నాడు.

ఏలయనగా అసన్న్యస్తసంకల్పుడు, అంటే ఫలమునకు చెందిన సంకల్పము, అభిసంధి (అదే లక్ష్యము అగుట) ఎవనిచే విడిచిపెట్టబడలేదో అట్టివాడు. న-కారమును భవతి అనే క్రియా పదముతో కలిపి అన్వయించుకోవాలి. అట్టి ఏ కర్మరుడైననూ యోగి కాడు, అంటే ఆ కర్మి చిత్తసమాధానము గలవాడు కాడు అని యర్థము. ఎందుకంటే, ఫలముయొక్క సంకల్పము చిత్తమునకు విక్షేపము (నానావిధములుగా విసిరి వేయుట) ను కలిగించును. కావున, కర్మలను చేయు వాడెవడైతే ఫలమునకు చెందిన సంకల్పమును విడిచి పెట్టునో, అట్టివాడు యోగి అగును, అంటే సమాధానము కలవాడగును, అంటే ఆతని చిత్తము పలువిధములుగా విసిరివేయబడదు. ఎందుకంటే, చిత్తమునకు విక్షేపము కలిగించే ఫలముయొక్క సంకల్పమును ఆతడు విడిచిపెట్టినాడు గదా! అని అభిప్రాయము. ఈ విధముగా అసలైన సన్న్యాసమునకు, కర్మయోగమునకు వాటిని ఆచరించే కర్త ద్వారా త్యాగము అనే లక్షణము సమానముగా ఉన్నది. దానిని పరిగణనలోనికి తీసుకొని, ఓ పాండుపుత్రా! దేనినైతే మహాత్ములు సన్న్యాసమని చెప్పెదరో, అదియే యోగమని తెలియుము, అని భగవానుడు చెప్పెను. కర్మయోగమును స్తుతించుటకై అయ్యది సన్న్యాసముగా వర్ణించబడినది.

అవతారిక : ధ్యానయోగస్య ఫలనిరపేక్షః కర్మయోగో బహిరంగం సాధనమ్ ఇతి తం సన్న్యాసత్వేన స్తుత్వా అధునా కర్మయోగస్య ధ్యానయోగసాధనత్వం దర్శయతి ---

ఫలమును అపేక్షించని కర్మయోగము ధ్యానయోగమునకు బహిరంగ సాధనము గనుక, ఆ కర్మయోగమును సన్న్యాసముగా స్తుతించి, ఇప్పుడు భగవానుడు కర్మయోగము ధ్యానయోగమునకు సాధనమని నిరూపించుచున్నాడు ---

ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ।। 3

ధ్యానయోగమును అధిరోహించగోరువానికి కర్మ (ధ్యానయోగమును అధిరోహించుటకు) సాధనమని చెప్పబడుచున్నది. ధ్యానయోగమునధిరోహించిన ఆతనికే సర్వకర్మనివృత్తి (ధ్యానయోగమునందు నిలిచియుండుటకు) సాధనమని చెప్పబడుచున్నది.

ఆరురుక్షోః ఆరోఢుమ్ ఇచ్ఛతః అనారూఢస్య ధ్యానయోగే అవస్థాతుమ్ అశక్తస్య ఏవ ఇతి అర్థః। కస్య? ఆరురుక్షోః

అధిరోహించగోరువానికి, అంటే అధిరోహించనివానికి, అంటే ధ్యానయోగమునందు నిలిచియుండుటకు సమర్థుడు కానివానికి మాత్రమే అని యర్థము. ఎవనికి? అధిరోహించగోరే మునికి,

మునేః కర్మఫలసన్న్యాసినః ఇతి అర్థః। కిమ్? ఆరురుక్షోః **యోగం కర్మ కారణం** సాధనమ్ **ఉచ్యతే**। **యోగారూఢస్య** పునః తస్య ఏవ **శమః** ఉపశమః సర్వకర్మభ్యో నివృత్తిః **కారణం** యోగారూఢత్వస్య సాధనమ్ **ఉచ్యతే** ఇతి అర్థః। యావద్ యావద్ కర్మభ్యః ఉపరమతే తావత్ తావత్ నిరాయాసస్య జితేంద్రియస్య చిత్తం సమాధీయతే। తథా సతి సః ఝటితి యోగారూఢో భవతి। తథా చ ఉక్తం వ్యాసేన -- నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం యథైకతా సమతా సత్యతా చ । శీలం స్థితిర్దండనిధానమార్జవం తతస్తతశ్చోపరమః క్రియాభ్యః (మహాభారతమ్, శాంతిపర్వః, 175-37) ఇతి।। 3

అంటే కర్మఫలమును త్యాగము చేసినవానికి అని యర్థము. దేనిని? ధ్యానయోగమును అధిరోహించగోరువానికి, కర్మయోగము సాధనమని చెప్పబడుచున్నది. దీనికి భిన్నముగా, ధ్యానయోగమును అధిరోహించిన ఆ సాధకునికే శమము, అంటే ఉపశమము, అంటే సకలకర్మలనుండి నివృత్తి, ధ్యానయోగమునధిరోహించినవాడై ఉండుటకు సాధనమని చెప్పబడుచున్నది, అని యర్థము. ఏయే మేరకు కర్మలనుండి విరమించుకొనునో, ఆయా మేరకు ఇంద్రియములను జయించిన సాధకునకు శ్రమ లేకుండా చిత్తము సమాధానపడును. ఆ విధముగా చిత్తము ఏకాగ్రమైనప్పుడు, ఆతడు శీఘ్రముగా ధ్యాన యోగమును అధిరోహించిన వాడు అగును. ఆ విషయమునే వ్యాసుడు ఈ విధముగా చెప్పినాడు -- బ్రాహ్మణునకు (బ్రహ్మ జిజ్ఞాసువునకు) ఇటువంటి సంపద (పురుషార్థసాధనము) లేదు; ఎటువంటిదంటే, ఏకత్వము (సర్వమునందు ఒకే ఆత్మను దర్శించుట), (ద్వంద్వముల యెడల) సమత్వము, సత్యవాక్పరి పాలనము, మంచి నడవడి, స్థిరత్వము (జ్ఞానమార్గమునందు జారిపోకుండా నిలుచుట), మనోవాక్కాయములను స్వాయ త్తము చేసుకొనుట (లేదా అహింస), ఋజుబుద్ధి (వక్రబుద్ధి లేకుండుట), ఆయా క్రియలనుండి (క్రమముగా) నివృత్తుడగుట.

అవతారిక : అథ ఇదానీం కదా యోగారూఢో భవతి? ఇతి ఉచ్యతే ---

(ధ్యానయోగప్రాప్తికి సాధనమును చెప్పిన) తరువాత ఇప్పుడు, (ధ్యాన) యోగమును అధిరోహించినవాడు యెప్పుడు అగును? అన్నచో, చెప్పబడుచున్నది ---

యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే ।। 4

ఎప్పుడైతే ఇంద్రియముల విషయములయందు మరియు కర్మలయందు నిశ్చితముగా ఆసక్తిని కలిగియుండడో, సకలములైన (ప్రాపంచిక) సంకల్పములను విడిచిపెట్టిన ఆతడు అప్పుడు (ధ్యాన) యోగమును అధిరోహించినవాడు అని చెప్పబడును.

యదా సమాధీయమానచిత్తో యోగీ హి **ఇంద్రియార్థేషు**, ఇంద్రియాణామ్ అర్థాః శబ్దాదయః తేషు ఇంద్రియార్థేషు, **కర్మసు** చ నిత్యనైమిత్తికకామ్యప్రతిషిద్ధేషు ప్రయోజనాభావబుద్ధ్యా **న అనుషజ్జతే** అనుషంగం కర్తవ్యతాబుద్ధిం న కరోతి ఇతి అర్థః। **సర్వసంకల్పసన్న్యాసీ**, సర్వాన్ సంకల్పాన్ ఇహాముత్రార్థకామహేతూన్ సన్న్యసితుం శీలం అస్య ఇతి సర్వసంకల్పసన్న్యాసీ, **యోగారూఢః** ప్రాప్తయోగః ఇతి ఏతత్, **తదా** తస్మిన్ కాలే **ఉచ్యతే**। సర్వసంకల్ప

ఎప్పుడైతే కర్మయోగి నిశ్చయముగా సమాధానము (సావధానత) ను పొందిన చిత్తము గలవాడగునో. చెవి మొదలైన ఇంద్రియములకు విషయములైన శబ్దము మొదలైనవాటియందు మరియు నిత్యనైమిత్తికకామ్యప్రతిషిద్ధములనే కర్మలయందు కూడా ప్రయోజనమేదియు లేదనే భావనచే ఆసక్తిని చేయడో, అంటే ఇవి కర్తవ్యములనే భావనను చేయడో అని యర్థము. ఇహపరలోకములకు చెందిన కామనలకు హేతువులైన సంకల్పములనన్నింటినీ విడిచిపెట్టే స్వభావము గలవాడు ఆ కాలమునందు యోగారూఢుడు, అంటే పొందబడిన ధ్యాన యోగము గలవాడు, అని యర్థము. సర్వసంకల్పసన్న్యాసీ అనే వచనమును బట్టి సకలములైన కామనలను మరియు

సన్న్యాసీ ఇతి వచనాత్ సర్వాన్ చ కామాన్ సర్వాణి చ కర్మాణి సన్న్యసేద్ ఇతి అర్థః॥

సంకల్పమూలాః హి సర్వే కామాః। సంకల్పమూలః కామో వై యజ్ఞాస్సంకల్ప సంభవాః (మనుస్మృతిః, 2-3); కామ జానామి తే మూలం సంకల్పాత్కిల జాయసే। న త్వాం సంకల్పయిష్యామి తేన మే న భవిష్యసి॥ (మహాభారతమ్, శాంతి పర్వః, 177-25) ఇత్యాదిస్మృతేః। సర్వకామ పరిత్యాగే చ సర్వకర్మసన్న్యాసః సిద్ధో భవతి। స యథాకామో భవతి తత్క్రతు ర్భవతి యత్క్రతుర్భవతి తత్కర్మ కురుతే (బృహదారణ్యకోపనిషద్, 4-4-5) ఇత్యాది శ్రుతిభ్యః। యద్యద్ధి కురుతే కర్మ తత్తత్కామస్య చేష్టితమ్ (మనుస్మృతిః, 2-4) ఇత్యాదిస్మృతిభ్యః చ। న్యాయాత్ చ। న హి సర్వసంకల్పసన్న్యాసే కశ్చిత్ స్పందితుమ్ అపి శక్తః। తస్మాత్ సర్వ సంకల్పసన్న్యాసీ ఇతి వచనాత్ సర్వాన్ కామాన్ సర్వాణి కర్మాణి చ త్యాజయతి భగవాన్॥ 4

అవతారిక : యదా ఏవం యోగారూఢః తదా తేన ఆత్మా ఆత్మనా ఉద్ధృతో భవతి సంసారాద్ అనర్థవ్రాతాత్। అతః ---

కర్మలను కూడ విడిచిపెట్టవలెనని యర్థము.

ఏలయనగా, కామనలన్నింటికీ మూలము సంకల్పమే. ఎందుకంటే, కామన సంకల్పము మూలముగా గలది, యజ్ఞములు నిశ్చయముగా సంకల్పమునుండి పుట్టునవి; ఓ కామనా! నీ మూలమును నేను యెరుగుదును, నీవు పుట్టెది సంకల్పమునుండియే గదా! నేను నిన్ను సంకల్పించను, ఆ సంకల్ప-అభావముచే నీవు నాకు కలుగవు; ఇత్యాదిగా స్మృతులు చెప్పుచున్నవి. సకలకామనలను విడిచిపెట్టగా సకలకర్మల పరిత్యాగము తనంత తానుగా సిద్ధించును. ఎందుకంటే, ఆతడు ఎట్టి కామనలు కలవాడగునో అట్టి సంకల్పములు గలవాడగును, ఎట్టి సంకల్పములు కలవాడగునో అట్టి కర్మను చేయును, ఇత్యాదిగా శ్రుతులు చెప్పున్నాయి. ఏదే కర్మను చేయునో, అయ్యది కామనయొక్క చేష్టయే, ఇత్యాదిగా స్మృతులు కూడా చెప్పున్నాయి. సకలసంకల్పత్యాగమనగా సకలకామనాత్యాగమేనని చెప్పుటకు యుక్తి కూడ గలదు. ఎందుకంటే, సకలసంకల్పములను విడిచిపెట్టేస్తే వ్యక్తి కదలుటకైననూ సమర్థుడు కాడు. కావున, సర్వసంకల్పసన్న్యాసీ అనే వచనమును బట్టి భగవానుడు సకలకామనలను, సకల(కామ్య)కర్మలను కూడా త్యజింప (విడిచిపెట్టునట్లు) జేయుచున్నాడు.

ఎప్పుడైతే ఈ విధముగా ధ్యానయోగమును అధిరోహించినవాడు అగునో, అప్పుడు వానిచే తాను తనచే ఆపదల సముదాయమైన సంసార(సముద్ర)మునుండి ఉద్ధరింపబడినట్లు అగును.

ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మానమవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బంధురాత్మైవ రిపురాత్మనః ॥ 5

తనచే తనను ఉద్ధరించుకొనవలెను. తనను పతితునిగా చేసుకోరాదు. ఏలయనగా, తానే తనకు బంధువు, తానే తనకు శత్రువు.

ఉద్ధరేత్ సంసారసాగరే నిమగ్నమ్ **ఆత్మనా ఆత్మానం** తతః ఉద్ ఊర్ధ్వం హరేద్ ఉద్ధరేద్ యోగారూఢతాం ఆపాదయేద్ ఇతి అర్థః। **న ఆత్మానమ్ అవసాదయేద్** న అధో నయేద్ న అధో గమయేత్। **ఆత్మా ఏవ హి** యస్మాద్ **ఆత్మనో బంధుః**। న హి అన్యః కశ్చిద్ బంధుః యః సంసారముక్తయే భవతి। బంధుః అపి తావద్ మోక్షం ప్రతి ప్రతికూలః ఏవ, స్నేహాదిబంధనాయతనత్వాత్। తస్మాద్

సంసారమనే సముద్రమునందు మునిగిపోవుచున్న తనను తనచేతనే ఆ సముద్రమునుండి ఉద్ధరించుకోవాలి, అంటే పైకి తెచ్చుకోవాలి, అంటే ధ్యానయోగమును అధిరోహించిన వానినిగా చేసుకోవాలి అని యర్థము. తనను అవసాదనము చేసుకోరాదు, అంటే క్రింద (సంసారమనే సముద్రమునందు) పడిపోవునట్లు చేసుకోరాదు. ఎందుకంటే, తానే తనకు బంధువు. ఎవడైతే సంసారమునుండి విముక్తిని కలిగిస్తాడో, అట్టి బంధువు ఇతరుడైతే ఎవ్వడైననూ నిశ్చయముగా లేడు. బంధువైననూ మోక్షమును గురించి ప్రతికూలుడే. ఎందుకంటే, బంధువు

యుక్తమ్ అవధారణమ్, ఆత్మా ఏవ హి ఆత్మనో బంధుః ఇతి। **ఆత్మా ఏవ రిపుః** శత్రుః యః అన్యః అపకారీ బాహ్యః శత్రుః సః అపి ఆత్మప్రయుక్తః ఏవ ఇతి, యుక్తమ్ ఏవ అవధారణమ్ ఆత్మా ఏవ రిపుః **ఆత్మనః** ఇతి।। 5

రాగము-ద్వేషము మొదలైన బంధనమునకు ఆశ్రయమై ఉండును. కావున, తానే తనకు నిశ్చయముగా బంధువు అని నొక్కి చెప్పుట యుక్తముగానే ఉంది. తానే (తనకు) శత్రువు. బయటనుండే శత్రువైన ఏ ఇతరవ్యక్తి గలడో, ఆతడు కూడా తాను (అహంకారమమకారములతో) తయారు చేసుకున్నవాడే గనుక, తన శత్రువు తానేనని (ఏవ) నొక్కిచెప్పుట యుక్తియుక్తమే.

అవతారిక : ఆత్మా ఏవ బంధుః ఆత్మా ఏవ రిపుః ఆత్మనః ఇతి ఉక్తమ్। తత్ర కింలక్షణః ఆత్మనో బంధుః? కింలక్షణో వా ఆత్మనో రిపుః? ఇతి ఉచ్యతే ---

తానే తనకు బంధువు, తానే తనకు శత్రువు అని చెప్పబడినది. అది యట్లుండ, ఏ లక్షణములు గల తాను తనకు బంధువు? ఏ లక్షణములు గల తాను తనకు శత్రువు? అన్నచో, చెప్పబడుచున్నది ---

బంధురాత్మాऽऽత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ।। 6

ఎవనిచేనైతే తానే తనచేతనే జయించబడినవాడో, వానికి తానే తనకు బంధువు. దీనికి భిన్నముగా, తనను జయించని వానికి శత్రువు వలె తానే శత్రుభావమునందు ఉండును.

బంధుః ఆత్మా ఆత్మనః తస్య, తస్య ఆత్మనః సః ఆత్మా బంధుః **యేన ఆత్మనా ఆత్మా ఏవ జితః**। ఆత్మా కార్యకరణసంఘాతో యేన వశీకృతః, జితేంద్రియః ఇతి అర్థః। **అనాత్మనః తు** అజితాత్మనః తు **శత్రుత్వే** శత్రుభావే **వర్తేత ఆత్మా ఏవ శత్రువత్**। యథా అనాత్మా శత్రుః ఆత్మనః అపకారీ, తథా ఆత్మా ఆత్మనః అపకారే వర్తేత ఇతి అర్థః।।6

బంధుః ఆత్మా ఆత్మనః తస్య అనే పదములను త్రిప్పి, సః అధ్యాహారము చేసి, తస్య ఆత్మనః సః ఆత్మా బంధుః అని అన్వయము. ఏ తనచే తానే జయించబడినదో, అట్టి తాను తనకు బంధువు. ఆత్మ అంటే దేహము-ఇంద్రియము-మనస్సుల సమూహము. అది ఎవనిచే వశము చేసుకొనబడినదో, అంటే జితేంద్రియుడని యర్థము (వానికి తానే బంధువు). దీనికి భిన్నముగా, అనాత్మనః అంటే అజితాత్మనః అని మధ్యమపద లోపసమాసము, అంటే జయించబడని, అంటే వశము చేసుకో బడని, దేహేంద్రియసముదాయము గలవానికైతే తానే శత్రువు వలె శత్రుభావమునందు ఉండును. తాను కానివాడు ఏ విధంగా శత్రువై తనకు అపకారమును చేయునో, అదే విధముగా తానే తనకు అపకారమును చేయుటయందు ప్రవర్తిల్లునని యర్థము.

జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానాపమానయోః ।। 7

జయించబడిన దేహేంద్రియసముదాయము కలిగినట్టియు, చలి-వేడి-సుఖము-దుఃఖములయందు మరియు సమ్మాన-అవమానములయందు ప్రసన్నమైన అంతఃకరణము గల (సముడైన, అంటే హర్షవిషాదములు లేని) వానికి పరమాత్మ స్థిరుడగును.

జితాత్మనః, కార్యకరణాదిసంఘాతః ఆత్మా జితో యేన సః జితాత్మా, తస్య జితాత్మనః, **ప్రశాంతస్య** ప్రసన్నాంతఃకరణస్య సతః సన్న్యాసినః **పరమాత్మా సమాహితః** సాక్షాద్ ఆత్మభావేన వర్తతే ఇతి అర్థః।।

ఆత్మ అంటే దేహము-ఇంద్రియములు-మనస్సు మొదలగు వాటి సముదాయము. అది యెవనిచే జయించ (వశము చేసు కొన) బడినదో అట్టివాడు జితాత్మ. వానికి --. ప్రశాంతుడు అంటే ప్రసన్నమైన అంతఃకరణము గలవాడు. వానికి --. ఆ విధముగా ఉండే సర్వసంగపరిత్యాగికి పరమాత్మ సమాహితుడు, అంటే

అవతారిక : కించ ---

శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానే అపమానే చ మానాపమానయోః పూజాపరిభవయోః।।7

సాక్షాత్తుగా ఆత్మరూపముగా ఉండునని యర్థము.

ఇంతే గాక ---

(ఆతడు) చలి-వేడి, సుఖము-దుఃఖము, మరియు సమ్మానము-అవమానములయందు (సముడు).

జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః ।। 8

(పరోక్ష)జ్ఞాన-(అపరోక్ష)విజ్ఞానములచే సంతృప్తి చెందిన అంతఃకరణము కలిగినవాడు, చలించనివాడు, జయించబడిన ఇంద్రియములు గలవాడు యుక్తుడు (సావధానమైన చిత్తము గలవాడు) అని చెప్పబడును. ఆ యోగికి మట్టిబెడ్డ, రాతిముక్క, బంగారము సమానము.

జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా, జ్ఞానం శాస్త్రోక్త పదార్థానాం పరిజ్ఞానమ్, విజ్ఞానం తు శాస్త్రతో జ్ఞాతానాం తథా ఏవ స్వానుభవ కరణమ్, తాభ్యాం జ్ఞానవిజ్ఞానాభ్యాం తృప్తః సంజాతాలంప్రత్యయః ఆత్మా అంతఃకరణం యస్య సః జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా, **కూటస్థః** అప్రకంప్యో భవతి ఇతి అర్థః। **విజితేంద్రియః** చ। యః ఈదృశో **యుక్తః** సమాహితః **ఇతి** సః **ఉచ్యతే** కథ్యతే। సః **యోగీ సమలోష్టాశ్మకాంచనః,** లోష్టాశ్మకాంచనాని సమాని యస్య సః **సమలోష్టాశ్మకాంచనః**।। 8

అవతారిక : కించ ---

శాస్త్రముచే చెప్పబడిన పదార్థములను బాగుగా తెలియుట జ్ఞానము. కాని, శాస్త్రము వలన తెలుసుకున్న వాటిని అదే విధముగా తన అనుభవమునకు తెచ్చుకొనుట విజ్ఞానము. ఆ జ్ఞానవిజ్ఞానములచే తృప్తము, అంటే ఇక చాలును అనే అనుభవము కలిగినది. అట్టి అంతఃకరణము గలవాడు జ్ఞానవిజ్ఞానతృప్తాత్ముడు. కూటస్థుడు అంటే ఆతడు చలింప శక్యము కానివాడై (నిర్వికారుడై) యుండునని అర్థము. పైగా, జయించబడిన ఇంద్రియములు కలవాడు కూడా. ఎవడైతే ఇట్టివాడో ఆతడు యుక్తుడు, అంటే సమాహితమైన చిత్తము గలవాడు, అని చెప్పబడును. అట్టి యోగికి మట్టిబెడ్డ, రాతిముక్క, బంగారము సమానములు.

ఇంతే గాక ---

సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబంధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే ।। 9

హితకారి, మిత్రుడు, శత్రువు, ఉదాసీనుడు, మధ్యస్థుడు, ద్వేషించదగినవాడు, బంధువు అనువారియందు, సత్పురుషులయందు, మరియు పాపులయందు కూడా సమమైన బుద్ధి గలవాడు వన్నె గాంచును.

సుహృదిత్యాదిశ్లోకార్ధమ్ ఏకం పదమ్। **సుహృద్** ఇతి ప్రత్యుపకారమ్ అనపేక్ష్య ఉపకర్తా। **మిత్రం** స్నేహవాన్। **అరిః** శత్రుః। **ఉదాసీనో** న కస్యచిత్ పక్షం భజతే। **మధ్యస్థో** యో విరుద్ధయోః ఉభయోః హితైషీ। **ద్వేష్యః** ఆత్మనః అప్రియః। **బంధుః** సంబంధీ ఇతి **ఏతేషు సాధుషు** శాస్త్రానువర్తిషు **అపి చ పాపేషు** ప్రతిషిద్ధకారిషు సర్వేషు ఏతేషు **సమబుద్ధిః,** కః? కింకర్మా? ఇతి **అవ్యాపృతబుద్ధిః** ఇతి అర్థః। **విశిష్యతే విముచ్యతే** ఇతి వా పాఠాంతరమ్।

సుహృత్ అని మొదలయ్యే శ్లోకములో మొదటి సగము ఒకే పదము. తిరిగి ఉపకారమును అపేక్షించకుండా ఉపకారము చేయువాడు సుహృత్తు. మిత్రుడు అంటే స్నేహితుడు. అరి అంటే శత్రువు. ఎవని పక్షమునైననూ చేరనివాడు ఉదాసీనుడు. ఇద్దరు కొట్లాడుకొనుచుండగా, వారిద్దరి హితమును కోరువాడు మధ్యస్థుడు. తనకు ప్రియుడు కానివాడు ద్వేష్యుడు. బంధువు అంటే సంబంధీకుడు. వీరియందు --. శాస్త్రానుసారముగా ప్రవర్తిల్లువారు సాధువులు. శాస్త్రనిషిద్ధములైన పనులను చేయువారు పాపులు. వీరందరియందు కూడా సమమైన బుద్ధి గలవాడు. అంటే, ఎవడు (జాతిగోత్రప్రశ్న)? ఏం చేస్తున్నాడు? అనే విచారమునందు వ్యాపృతము (క్రియాశీలము) కాని బుద్ధి

యోగారూఢానాం సర్వేషామ్ అయమ్ ఉత్తమః ఇతి అర్థః।। 9

అవతారిక : అతః ఏవమ్ ఉత్తమఫలప్రాప్తయే ---

గలవాడు అని యర్థము. ఇట్టివాడు విశిష్యతే, అంటే వన్నె గాంచును. విముచ్యతే అనేది ఇంకో పాఠము. విముక్తిని పొందును అని దాని యర్థము. ఇట్టివాడు ధ్యానయోగమును అధిరోహించినవారందరిలో ఉత్తముడని యర్థము.

కాబట్టి ఈ విధముగా ఉత్తమమగు ఫలమును పొందుటకై --

యోగీ యుంజీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః ।। 10

ధ్యానయోగి ఎల్లవేళలా రహస్యస్థానమునందు ఏకాంతముగా ఉన్నవాడై మనస్సు-దేహములను నిగ్రహించినవాడై కోరికలు లేకుండా భోగసాధనములను ప్రోగు చేయకుండా మనస్సును సావధానము చేయవలెను.

యోగీ ధ్యాయీ **యుంజీత** సమాదధ్యాత్ **సతతం** సర్వదా **ఆత్మానం** అంతఃకరణమ్ **రహసి** ఏకాంతే గిరిగుహాదౌ **స్థితః** సన్ **ఏకాకీ** అసహాయః। రహసి స్థితః ఏకాకీ చ ఇతి విశేషణాత్ సన్న్యాసం కృత్వా ఇతి అర్థః। **యతచిత్తాత్మా**, చిత్తమ్ అంతఃకరణమ్ ఆత్మా దేహః చ సంయతౌ యస్య సః యతచిత్తాత్మా। **నిరాశీః** వీతతృష్ణః **అపరిగ్రహః** చ పరిగ్రహరహితః। సన్న్యాసిత్వే అపి త్యక్తసర్వపరిగ్రహః సన్ యుంజీత ఇతి అర్థః।। 10

అవతారిక : అథ ఇదానీం యోగం యుంజతః ఆసనాహారవిహారాదీనాం యోగసాధనత్వేన నియమో వక్తవ్యః ప్రాప్తయోగలక్షణం తత్ఫలాది చ ఇతి అతః ఆరభ్యతే। తత్ర ఆసనమ్ ఏవ తావత్ ప్రథమం ఉచ్యతే ---

ధ్యానయోగి తోడు లేనివాడై పర్వతగుహ-వనము మొదలైన రహస్యస్థానమునందు ఏకాంతమునందున్నవాడై సర్వకాలములయందు అంతఃకరణమును ఏకాగ్రముగా ఉంచుటను అభ్యసించవలెను. రహస్యస్థానమునందు ఒంటరిగా ఉన్నవాడై అనే విశేషణమును బట్టి సన్న్యసించి అని యర్థము. నిగ్రహించబడిన అంతఃకరణము, దేహము కూడా గలవాడు. తృష్ణ తొలగిపోయినవాడు, పరిగ్రహము (భోగసాధనములను ప్రోగుచేయుట) లేనివాడు. సన్న్యాసియే అయి ఉన్నను, కంబళి మొదలగువాటి పరిగ్రహమును కూడ విడిచిపెట్టినవాడై యోగమును అభ్యసించవలెనని యర్థము.

యోగస్వరూపమును చెప్పిన తరువాత ఇప్పుడు యోగమునభ్యసించువానికి ఆసనము, ఆహారము, విహారము, నిద్ర మొదలగువాటికి, యోగమునకు సాధనములుగా, నియమమును చెప్పవలసియున్నది. యోగమును అధిరోహించినవాని లక్షణములను, ధ్యానయోగముయొక్క ఫలమైన జ్ఞానమును గురించి, కైవల్యము ఇత్యాదులను గురించి కూడా చెప్పవలసియున్నది. కావుననే, ఈ శ్లోకము ఆరంభించబడుచున్నది. వాటిలో మున్ముందుగా ఆసనము చెప్పబడుచున్నది ---

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చైలాజినకుశోత్తరమ్ ।। 11

తనకు స్థిరమైన ఆసనమును శుద్ధమైన ప్రదేశమునందు స్థాపించుకొనవలెను. దర్భలపై కృష్ణమృగ చర్మము, దానిపై వస్త్రము గల ఆ ఆసనము మరీ యెత్తుగా గాని, మరీ లోతులో గాని ఉండరాదు.

శుచౌ దేశే వివిక్తే స్వభావతః సంస్కారతో వా దేశే స్థానే **ప్రతిష్ఠాప్య స్థిరమ్** అచలమ్ **ఆత్మనః ఆసనం న అతీవ ఉచ్ఛ్రితం న అపి అతినీచం** తత్ చ **చైలాజినకుశోత్తరమ్**, చైలమ్ అజినం కుశాః చ ఉత్తరే యస్మిన్ ఆసనే తద్ ఆసనం చైలాజినకుశోత్తరమ్।

స్వతహాగానే శుచియైన, లేదా సంస్కరించి శుద్ధము చేయబడిన ప్రదేశమునందు, జనులు లేని చోట తనకు స్థిరమైన, అంటే కదలిక లేని, ఆసనమును స్థాపించుకొనవలెను. ఆ ఆసనము మరీ యెత్తు గాని మరీ లోతుగా గాని ఉండరాదు. వస్త్రము-కృష్ణమృగచర్మము-దర్భలతో చేసిన పట్టాపై కూర్చుండవలెను. (చైలాజినకుశోత్తరమ్ అనే) ఈ

పాతక్రమాద్ విపరీతః అత్ర క్రమః చైలాదీనామ్॥ 11

సమాసపదమునందు అర్థము పదముల వరుసకు విరుద్ధమైనది. అంటే ఆసనముపై దర్భలు, ఆ పైన కృష్ణమృగచర్మము, ఆ పైన వస్త్రము అని వరుస.

అవతారిక : ప్రతిష్ఠాప్య కిమ్?

ఆసనమును స్థాపించి ఏమి చేయాలి?

తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మవిశుద్ధయే ॥ 12

ఆ ఆసనముపై కూర్చుండి మనస్సును ఏకాగ్రము చేసి చిత్తము-ఇంద్రియముల వ్యాపారములనరికట్టి అంతఃకరణశుద్ధి కొరకై (ధ్యాన) యోగమునభ్యసించవలెను.

తత్ర తస్మిన్ **ఆసనే ఉపవిశ్య యోగం యుంజ్యాత్**। కథమ్? సర్వవిషయేభ్యః ఉపసంహృత్య **ఏకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః**, చిత్తం చ ఇంద్రియాణి చ చిత్తేంద్రియాణి, తేషాం క్రియాః సంయతాః తస్య, సః యతచిత్తేంద్రియక్రియః। సః కిమర్థం యోగం యుంజ్యాత్? ఇతి ఆహ। **ఆత్మవిశుద్ధయే** అంతఃకరణస్య విశుద్ధ్యర్థమ్ ఇతి ఏతత్॥ 12

ఆ ఆసనమునందు కూర్చుండి (ధ్యాన) యోగమును అభ్యసించవలెను. ఎట్లు? మనస్సును శబ్దాదిసకలవిషయముల నుండి ఉపసంహారము చేసి ఏకాగ్రము చేసి --. చిత్తము-ఇంద్రియముల వ్యాపారములు ఎవనికైతే నిగ్రహించబడినవో, ఆతడు యతచిత్తేంద్రియక్రియుడు. ఆతడు దేనికొరకు యోగమునభ్యసించవలెను? అన్నచో ఉత్తరమీయబడుచున్నది. ఆత్మవిశుద్ధి కొరకు, అంటే అంతఃరణముయొక్క శుద్ధి (రాగద్వేషములు లేని ప్రసన్నత) కొరకు అని యర్థము.

అవతారిక : బాహ్యమ్ ఆసనమ్ ఉక్తమ్। అధునా శరీరధారణం కథమ్? ఇతి ఉచ్యతే-

బాహ్యమైన ఆసనము చెప్పబడినది. ఇప్పుడు శరీరమును ఎట్లు నిలబెట్టవలెను? అనే విషయము చెప్పబడుచున్నది ---

సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః ।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥ 13

నడుము, తల, మెడల సముదాయమును సమముగా, కదలిక లేకుండా నిలబెట్టువాడై (బుద్ధియందు) స్థిరుడై తన ముక్కు కొనను బాగుగా చూస్తున్నాడా యన్నట్లు దిక్కులను చూడనివాడై (ధ్యానమునభ్యసించవలెను).

సమం కాయశిరోగ్రీవమ్, కాయః చ శిరః చ గ్రీవా చ కాయశిరోగ్రీవమ్, తత్ సమం **ధారయన్**, **అచలం** చ, సమం ధారయతః చలనం సంభవతి। అతో విశినష్టి అచలమ్ ఇతి। **స్థిరః** స్థిరో భూత్వా ఇతి అర్థః। **స్వం నాసికాగ్రం సంప్రేక్ష్య** సమ్యక్ ప్రేక్షణం దర్శనం కృత్వా ఇవ ఇతి ఇవశబ్దో లుప్తో ద్రష్టవ్యః। న హి స్వనాసికాగ్రసంప్రేక్షణమ్ ఇహ విధిత్సితమ్। కిం తర్హి? చక్షుషోః దృష్టిసన్నిపాతః। సః చ అంతఃకరణసమాధానాపేక్షో వివక్షితః। స్వనాసికాగ్రసంప్రేక్షణమ్ ఏవ చేద్ వివక్షితం మనః తత్ర ఏవ సమాధీయతే న ఆత్మని। ఆత్మని హి మనసః సమాధానం వక్ష్యతి, ఆత్మసంస్థం

నడుము, తల, మెడల సముదాయము. దానిని సమముగా (తిన్నగా) నిలబెట్టువాడు. కదలకుండా కూడా. సమముగా నిలబెట్టువానికి కదలిక సంభవమే. కావుననే, కదలిక లేకుండా అని భగవానుడు విశేషణమును జోడించినాడు. స్థిరుడు, అంటే స్థిరుడుగా అయి అని యర్థము. తన ముక్కు కొనను బాగుగా చూచి, చూచినాడా యన్నట్లు అని ఇవ (వలె) అనే పదము లోపించినదని గమనించవలెను. ఎందుకంటే, ఇక్కడ తన ముక్కు కొనను చూచుటను విధించుట భగవానుని అభిమతము కాదు. మరి యేమి? రెండు కళ్లయొక్క చూపు కలియుట (రూపముల వైపుకు పోకుండుట). అట్టి కలయిక చిత్తముయొక్క ఏకాగ్రత దృష్ట్యా అపేక్షితము. అదియే భగవానుని అభిమతము. తన ముక్కు కొనను బాగా చూచుటయే భగవానుని అభిమతమైనచో, మనస్సు అక్కడనే ఏకాగ్రమగును గాని, ఆత్మ (స్వరూపము) యందు కాదు. ఎందుకంటే, మనస్సును

మనః కృత్వా (6-25) ఇతి। తస్మాద్ ఇవశబ్దలోపేన అక్ష్ణోః దృష్టిసంనిపాతః ఏవ సంప్రేక్ష్య ఇతి ఉచ్యతే। దిశః చ **అనవలోకయన్** దిశాం చ అవలోకనమ్ అంతరా అకుర్వన్ ఇతి ఏతత్।। 13

అవతారిక : కిం చ ---

ఆత్మయందు విలీనము చేసి అంటూ భగవానుడు మనస్సును తన స్వరూపమునందు ఏకాగ్రము చేయుటను గురించి చెప్పబోతున్నాడు. కావున, ఇవ అనే పదము లోపించినది. రెండు కళ్లయొక్క చూపుల కలయికయే సంప్రేక్ష్య అని చెప్పబడుచున్నది. దిక్కులను కూడా చూడకుండా --. అప్పుడప్పుడు దిక్కులను చూచుటను చేయకుండా అని యర్థము.

ఇంతేగాక ---

ప్రశాంతాత్మా విగతభీర్బ్రహ్మచారివ్రతే స్థితః ।
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ।। 14

ప్రసన్నమైన అంతఃకరణము గలవాడు, తొలగిపోయిన భయము గలవాడు, బ్రహ్మచారియొక్క వ్రతమునందు నిలిచియున్నవాడు, నాయందే చిత్తము గలవాడు అగు యోగి మనస్సును ఏకాగ్రము చేసి నేనే పరమలక్ష్యముగా గలవాడై (ధ్యానమునందు) నిలిచి యుండవలెను.

ప్రశాంతాత్మా, ప్రకర్షేణ శాంతః ఆత్మా అంతఃకరణం యస్య సః అయం ప్రశాంతాత్మా, **విగతభీః** విగతభయః, **బ్రహ్మచారివ్రతే స్థితో** బ్రహ్మచారిణో వ్రతం బ్రహ్మచర్యం గురుశుశ్రూషాభిక్షాభుక్త్యాది, తస్మిన్ స్థితః తదనుష్ఠాతా భవేద్ ఇతి అర్థః। కిం చ **మనః సంయమ్య** మనసో వృత్తీః ఉపసంహృత్య ఇతి ఏతత్। **మచ్చిత్తః,** మయి పరమేశ్వరే చిత్తం యస్య సః అయం మచ్చిత్తః, **యుక్తః** సమాహితః సన్ **ఆసీత** ఉపవిశేద్, **మత్పరః,** అహం పరో యస్య సః అయం మత్పరః। భవతి కశ్చిద్ రాగీ స్త్రీచిత్తో న తు స్త్రియమ్ ఏవ పరత్వేన గృహ్ణాతి। కిం తర్హి? రాజానం మహాదేవం వా। అయం తు మచ్చిత్తో మత్పరః చ।। 14

అవతారిక : అథ ఇదానీం యోగఫలమ్ ఉచ్యతే ---

అధికముగా శాంతమైన (రాగద్వేషములు లేని) అంతఃకరణము గలవాడు, తొలగిన భయము గలవాడు. బ్రహ్మచారియొక్క వ్రతము బ్రహ్మచర్యము; గురువును సేవించుట, భిక్షాన్నమును భుజించుట, మూడు పూటలా స్నానము మొదలైనది. దానియందు నిలుచువాడు, అంటే ఆ వ్రతమును అనుష్ఠించువాడు కావలెనని యర్థము. ఇంతేగాక, మనస్సును నిగ్రహించి, అంటే మనస్సుయొక్క వృత్తులను ఉపసంహారము చేసి అని యర్థము. పరమేశ్వరుడనగు నాయందు చిత్తము గలవాడు మచ్చిత్తుడు. యుక్తుడై, అంటే సమాధానము గలవాడై, (ధ్యానమునందు) ఉపవిష్టుడు కావలెను. నేనే పరము (సర్వోత్కృష్టము, అంతిమలక్ష్యము) గా గలవాడు మత్పరుడు. ఒకానొకడు స్త్రీని ప్రేమించువాడు, స్త్రీయందు చిత్తము గలవాడు, కాని స్త్రీనైతే సర్వోత్కృష్టముగా స్వీకరించడు. మరి దేనిని స్వీకరించును? మహారాజును గాని, మహాదేవుని గాని స్వీకరించవచ్చును. కాని, ఈ యోగియైతే నాయందే చిత్తము గలవాడు, నేను పరముగా గలవాడు కూడా.

యోగి లక్షణములను చెప్పిన తరువాత ఇప్పుడు యోగముయొక్క ఫలము చెప్పబడుచున్నది ---

యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః ।
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి ।। 15

నిగ్రహించబడిన మనస్సు గల యోగి ఈ విధముగా సర్వకాలములయందు మనస్సును సమాహితము చేయువాడై, నాయందు నిలిచి ఉండే శాంతిని పొందును. ఆ శాంతికి పరమలక్ష్యము మోక్షమే.

యుంజన్ సమాధానం కుర్వన్ **ఏవం** యథోక్తేన విధానేన **సదా ఆత్మానం యోగీ నియతమానసః,** నియతం సంయతం

చక్కగా నిగ్రహించబడిన మనస్సు గలవాడు నియతమానసుడు. అట్టి యోగి ఈ పైన చెప్పబడిన విధముగా సర్వకాలములయందు మనస్సుయొక్క సమాధానమును

మానసం మనో యస్య సః అయం నియత మానసః। **శాంతిమ్** ఉపరతిం **నిర్వాణ పరమామ్**, నిర్వాణం మోక్షః తత్పరమా నిష్ఠా యస్యాః శాంతేః సా నిర్వాణపరమా, తాం నిర్వాణపరమామ్, **మత్సంస్థాం** మదధీనామ్ **అధిగచ్ఛతి** ప్రాప్నోతి।। 15

అభ్యసించువాడు. ఆతడు శాంతిని, అంటే మనస్సుయొక్క చంచలత్వమునకు చాలింపును, పొందును. ఆ శాంతి నిర్వాణ పరమము, అంటే ఆ శాంతికి పరమనిష్ఠ (ప్రాప్యము) మోక్షము. ఆ శాంతియందు మనస్సు నాయందు విలీనమగును.

అవతారిక : ఇదానీం యోగినః ఆహారాదినియమః ఉచ్యతే ---

ఇప్పుడు ధ్యానయోగికి ఆహారము-విహారము మొదలగువాటి నియమము చెప్పబడుచున్నది ---

నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చాత్యంతమనశ్నతః ।
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున ।। 16

ఓ అర్జునా! అధికముగా తినువానికి, అసలే తిననివానికి, అధికముగా నిద్రించువానికి, అధికముగా తెలివిగా ఉండువానికి కూడా యోగము లేనే లేదు.

న **అత్యశ్నతః** ఆత్మసమ్మితమ్ అన్నపరిమాణమ్ అతీత్య అశ్నతః అత్యశ్నతో న **యోగః అస్తి**। న చ **ఏకాంతమ్ అనశ్నతో** యోగః అస్తి। యదు హ వా ఆత్మసమ్మితమన్నం తదవతి తన్న హినస్తి, యద్భూయో హినస్తి తద్యత్కనీయో న తదవతి (శతపథబ్రాహ్మణమ్, 9-2-1-2) ఇతి శ్రుతేః। తస్మాద్ యోగీ న ఆత్మసంమితాద్ అన్నాద్ అధికం న్యూనం వా అశ్నీయాత్। అథవా యోగినో యోగశాస్త్రే పరిపఠితాద్ అన్నపరిమాణాద్ అతిమాత్రమ్ అశ్నతో యోగో న అస్తి। ఉక్తం హి, అర్ధమశనస్య సవ్యంజనస్య తృతీయముదకస్య తు। వాయోస్సంచరణార్థం తు చతుర్థమవశేషయేత్।। ఇత్యాది పరిమాణమ్। తథా న చ **అతిస్వప్నశీలస్య** యోగో భవతి, న ఏవ చ అతిమాత్రం **జాగ్రతో** యోగో భవతి చ **అర్జున**।। 16

తన తృప్తికి చాలిన ఆహారముయొక్క పరిమాణమును దాటి తినువాడు అతిగా తినువాడు. అట్టివానికి యోగము లేదు. సుతరాము ఆహారమును తిననివానికి కూడా యోగము లేదు. ఏలయనగా, ఏ ఆహారమైతే తన తృప్తికి సరిపడునో అది కాపాడును; అది హింసపెట్టదు; ఏదైతే దానికంటె అధికమో, అది హింసపెట్టును; దానికంటె ఏది తక్కువయో, అది కాపాడదు అని శ్రుతి చెప్పుచున్నది. కావున, ధ్యానయోగి తన తృప్తికి చాలిన ఆహారముకంటె అధికమును గాని, తక్కువను గాని తినరాదు. ఈ ఆహారపరిమాణమును ఇంకో విధముగా తెలియవచ్చును. యోగశాస్త్రమునందు యోగికి నిర్దేశించబడిన ఆహారముయొక్క పరిమాణము కంటె ఎక్కువ మోతాదు ఆహారమును తినువానికి యోగము లేదు. ఏలయనగా, ఆహారముయొక్క పరిమాణము ఈ విధముగా చెప్పబడినది -- కూర-పచ్చళ్లతో సహా ఆహారమునకు ఉదరముయొక్క సగభాగమును, నీటికైతే మూడవ పావు భాగమును (నింపి), నాల్గవ పావు భాగమునైతే వాయువుయొక్క సంచారము కొరకు మిగల్చవలెను, అని ఈ విధముగా ఆహారముయొక్క పరిమాణము నిర్దేశించబడినది. అదే విధముగా, అతిగా (రాత్రి-పగలు కూడా) నిద్రించే స్వభావము గలవానికి యోగము లేదు. ఓ అర్జునా! తగినంత సమయము నిద్రించకుండా చాలా సేపు తెలివిగా ఉండే వానికి కూడా యోగము లేదు.

అవతారిక : కథం పునః యోగో భవతి? ఇతి ఉచ్యతే ---

అట్లైతే, యోగము కలిగేదెట్లు? అన్నచో, చెప్పబడుచున్నది -

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ।। 17

నియతపరిమాణము గల ఆహారము మరియు విహారము, కర్మల విషయములో నియతపరిమాణము గల ప్రవృత్తి, నియతపరిమాణము గల నిద్ర-మెలకువ గల వానికి యోగము సిద్ధించి, దుఃఖమును పోగొట్టును.

యుక్తాహారవిహారస్య, ఆహ్రియతే ఇతి ఆహారః అన్నమ్, విహరణం విహారః పాదక్రమః, తౌ యుక్తౌ నియతపరిమాణౌ యస్య, తథా **యుక్తచేష్టస్య** యుక్తా నియతా చేష్టా యస్య కర్మసు, తథా **యుక్తస్వప్నావబోధస్య** యుక్తౌ స్వప్నః చ అవబోధః చ తౌ నియతకాలౌ యస్య, తస్య యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు యుక్తస్వప్నావబోధస్య యోగినో **యోగో భవతి దుఃఖహా**। దుఃఖాని సర్వాణి హంతి ఇతి దుఃఖహా। సర్వసంసారదుఃఖక్షయకృద్ యోగో భవతి ఇతి అర్థః।। 17

అవతారిక : అథ అధునా కదా యుక్తో భవతి? ఇతి ఉచ్యతే ---

లోపలికి తీసుకోబడేది అనే వ్యుత్పత్తిచే ఆహారము అంటే అన్నము. విహారమంటే విహరించుట, సంచారము. అవి యుక్తములు, అంటే నియతపరిమాణము గలవి ఎవనికో అట్టి యోగికి --. అదే విధముగా, కర్మల విషయములో నియతమైన ప్రవృత్తి గలవానికి; అదే విధముగా, నియమితమైన కాలము నందు నిద్ర-మెలకువ గలవానికి --. నియతపరిమాణము గల ఆహారవిహారములు, కర్మల విషయములో నియతపరిమాణము గల ప్రవృత్తి, నియతపరిమాణము గల నిద్ర-మెలకువ గల యోగికి యోగము సిద్ధించును. యోగము సకల దుఃఖములను పోగొట్టును గనుక దుఃఖహా అనబడును. సకలసంసార దుఃఖములను క్షయింపజేసే యోగము సిద్ధించునని యర్థము.

ఫలము-అంగములతో కూడిన యోగమును గురించి చెప్పిన తరువాత ఇప్పుడు, ఎప్పుడు సమాహిత చిత్తము గలవాడగును? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిస్స్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ।। 18

ఎప్పుడైతే విశేషముగా నిగ్రహించబడిన చిత్తము తన స్వరూపమునందు మాత్రమే నిలిచియుండునో, అప్పుడు సకలములైన కామ్యములనుండి తొలగిపోయిన తృష్ణ గల ఆ యోగి యుక్తుడు (సమాహితుడు) అనబడును.

యదా వినియతం చిత్తం విశేషేణ నియతం సంయతమ్ ఏకాగ్రతామ్ ఆపన్నం **చిత్తమ్**, హిత్వా బాహ్యచింతామ్ **ఆత్మని ఏవ** కేవలే **అవతిష్ఠతే**, స్వాత్మని స్థితిం లభతే ఇతి అర్థః। **నిస్స్పృహః సర్వకామేభ్యో** నిర్గతా దృష్టాదృష్టవిషయేభ్యః స్పృహా తృష్ణా యస్య యోగినః సః **యుక్తః** సమాహితః **ఇతి ఉచ్యతే తదా** తస్మిన్ కాలే।। 18

అవతారిక : తస్య యోగినః సమాహితం యత్ చిత్తం తస్య ఉపమా ఉచ్యతే ---

ఎప్పుడైతే విశేషముగా నియమించబడిన, అంటే ఏకాగ్రముగా చేయబడిన, చిత్తము బాహ్యవిషయముల చింతనను విడిచిపెట్టి అద్వయమగు ఆత్మ (స్వరూపము) యందు మాత్రమే నిలిచి ఉండునో --. తన స్వరూపమునందు నిలకడను పొందునో అని యర్థము. అట్టి యోగికి కనబడే (ఇహలోకమునకు చెందిన) మరియు కనబడని (పరలోకమునకు చెందిన) భోగవిషయములనుండి తృష్ణ తొలగిపోయినది. ఆ కాలమునందు ఆ యోగి యుక్తుడు, అంటే సమాహితుడు (చిత్తసమాధానము గలవాడు) అని (జ్ఞానులచే) చెప్పబడును.

సమాహితమైన ఆ యోగియొక్క ఏ చిత్తము గలదో, దానికి (ఆత్మసమాధికి) పోలిక చెప్పబడుచున్నది ---

యథా దీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుంజతో యోగమాత్మనః ।। 19

నిగ్రహించబడిన చిత్తము గలవాడై ఆత్మ(యందు) సమాధిని అనుష్ఠించే యోగికి, ఏ విధముగానైతే గాలి లేని చోట ఉన్న దీపము కదలదో, అదియే పోలికయని చెప్పబడినది.

యథా దీపః ప్రదీపో **నివాతస్థో** నివాతే

గాలి లేని చోట ఉన్న బాగా వెలిగే దీపము ఏ విధముగానైతే

వాతవర్జితే దేశే స్థితో న ఇంగతే న చలతి, సా ఉపమా, ఉపమీయతే అనయా ఇతి ఉపమా, యోగజ్ఞైః చిత్తప్రచారదర్శిభిః స్మృతా చింతితా యోగినో యతచిత్తస్య సంయతాంతఃకరణస్య యుంజతో యోగమ్ అనుతిష్ఠతః ఆత్మనః సమాధిమ్ అనుతిష్ఠతః ఇతి అర్థః।। 19

అవతారిక : ఏవం యోగాభ్యాసబలాద్ ఏకాగ్రీభూతం నివాతప్రదీపకల్పం సత్ ---

కదలిక లేకుండా ఉంటుందో, ఆ దీపమే ఉపమ. దీనితో పోలుస్తారు అనే వ్యుత్పత్తిని బట్టి ఉపమా (ఉపమానము) అంటే పోలిక. చిత్తముయొక్క సంచారమును దర్శిస్తూ యోగము (చిత్త సమాధానము) తెలిసిన యోగులు ఈ పోలికను భావన చేసేరు. బాగా నిగ్రహించబడిన అంతఃకరణము కలిగి యోగమును, అంటే ఆత్మయందు సమాధిని, అనుష్ఠించే యోగికి (యోగి యొక్క చిత్తస్థైర్యమునకు) ఈ పోలిక చెప్పబడినదని యర్థము.

ఈ విధముగా యోగాభ్యాసముయొక్క బలము వలన ఏకాగ్రమై గాలిలేని చోట బాగా వెలిగే దీపమువంటిదియై ---

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ।। 20

ఏ కాలమునందైతే యోగముయొక్క అనుష్ఠానముచే నిరోధించబడిన చిత్తము ఉపరతిని పొందునో, ఏ కాలమునందైతే అంతఃకరణముచే చైతన్య-ఆత్మను దర్శించువాడై తనయందే సంతోషమును పొందునో.

యత్ర యస్మిన్ కాలే **ఉపరమతే చిత్తమ్** ఉపరతిం గచ్ఛతి నిరుద్ధం సర్వతో నివారిత ప్రచారం **యోగసేవయా** యోగానుష్ఠానేన, **యత్ర చ ఏవ** యస్మిన్ చ కాలే **ఆత్మనా** సమాధిపరిశుద్ధేన అంతఃకరణేన **ఆత్మానం** పరం చైతన్యజ్యోతిస్స్వరూపం **పశ్యన్** ఉపలభమానః స్వే ఏవ **ఆత్మని తుష్యతి** తుష్టిం భజతే ।। 20

అవతారిక : కిం చ ---

ఏ కాలమునందైతే చిత్తము యోగమునను్ష్ఠించుటచే అన్ని వైపులనుండియు నిరోధించినబడిన సంచారము గలదియై ఉపరతి (చంచలత్వముయొక్క చాలింపు) ని పొందునో, పైగా ఏ కాలమునందైతే స్వరూపనిష్ఠచే పరిశుద్ధమైన అంతఃకరణము ద్వారా సర్వాతీతమైన చైతన్యప్రకాశము అనే స్వరూపమును సాక్షాత్కరించుకున్నవాడై, తన స్వరూపమునందు మాత్రమే సంతోషమును పొందునో --.

ఇంతే గాక ---

సుఖమాత్యంతికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీంద్రియమ్ ।
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః ।। 21

ఏ అనంతమగు సుఖము గలదో అది బుద్ధిచే గ్రహించదగినది, ఇంద్రియములకు అతీతమైనది. ఏ కాలమునందైతే యోగి అట్టి సుఖమును (అనుభవరూపముగా) తెలియునో, తన స్వరూపమునందు ఉన్నవాడై ఈ యోగి స్వరూపమునుండి చలించడో.

సుఖమ్ ఆత్యంతికమ్, అత్యంతమ్ ఏవ భవతి ఇతి ఆత్యంతికమ్, అనంతమ్ ఇతి అర్థః। **యత్ తద్ బుద్ధిగ్రాహ్యమ్**, బుద్ధ్యా ఏవ ఇంద్రియనిరపేక్షయా గృహ్యతే ఇతి బుద్ధిగ్రాహ్యమ్, **అతీంద్రియమ్** ఇంద్రియగోచరాతీతమ్ అవిషయజనితమ్ ఇతి అర్థః। **వేత్తి** తద్ ఈదృశం సుఖమ్ అనుభవతి **యత్ర** యస్మిన్ కాలే, **న చ ఏవ అయం** విద్వాన్ ఆత్మస్వరూపే **స్థితః** తస్మాద్ న ఏవ **చలతి తత్త్వతః** తత్త్వస్వరూపాద్ న ప్రచ్యవతే ఇతి అర్థః।।

అంతమునతిక్రమించి కలిగేది గనుక ఆత్యంతికము, అంటే అనంతము అని యర్థము. అట్టి సుఖమేది గలదో అది బుద్ధిగ్రాహ్యము, అంటే ఇంద్రియముల సహకారము లేకుండానే బుద్ధి (స్వానుభవము) చే మాత్రమే గ్రహించబడేది. అది అతీంద్రియము, అంటే ఇంద్రియముల క్షేత్రమునకు అతీతమైనది, అంటే భోగ్య విషయముల ద్వారా పుట్టేది కాదని యర్థము. ఏ కాలమునందైతే ఆ ఇటువంటి సుఖమును అనుభవించునో --. తన స్వరూపము నందు నిలిచియుండే ఈ జ్ఞాని దానినుండి చలించనే చలించడు. ఆ వాస్తవికమగు స్వరూపమునుండి జారిపోడు అని యర్థము. 21

అవతారిక : కిం చ ---

ఇంతే గాక ---

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాఽపి విచాల్యతే ।। 22

దేనినైతే పొంది మరియొక పొందును దానికంటె గొప్పదిగా తలచడో, దేనియందైతే నిలిచియున్నవాడై పెద్ద దుఃఖముచేనైననూ విచలితుడు కాడో.

యం లబ్ధ్వా యం ఆత్మలాభం లబ్ధ్వా ప్రాప్య చ **అపరమ్** అన్యత్ లాభ-అంతరం **తతః అధికమ్** అస్తి ఇతి **న మన్యతే** చింతయతి। కిం చ **యస్మిన్** ఆత్మతత్త్వే **స్థితో దుఃఖేన** శస్త్రనిపాతాదిలక్షణేన **గురుణా** మహతా **అపి** న **విచాల్యతే**।। 22

ఏ ఆత్మ అనే పొందదగిన వస్తువును పొంది మరియొక లాభము (పురుషార్థము) ను దానికంటె గొప్పదిగా తలపోయడో --. ఇంతేగాక, ఏ ఆత్మస్వరూపమునందు నిలిచియున్నవాడై ఆయుధముయొక్క దెబ్బ, ప్రియవియోగము మొదలైన రూపము గల పెద్ద దుఃఖముచేనైననూ విచలితుడు కాడో --.

అవతారిక : యత్రోపరమతే (20) ఇత్యాద్యారభ్య యావద్భిః విశేషణైః విశిష్టః ఆత్మావస్థావిశేషో యోగః ఉక్తః ---

యోగమనగా అంతఃకరణముయొక్క ఒకానొక అవస్థయే. యత్రోపరమతే అనే శ్లోకముతో మొదలిడి ఎన్ని విశేషణములతో ఆ యోగము చెప్పబడినదో ---

తం విద్యాద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్ ।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా ।। 23

అట్టి దుఃఖములతోడి సంయోగముయొక్క వియోగమును యోగమనే పేరు గలదిగా తెలియవలెను. ఉద్వేగము (నిరాశ) లేని మనస్సుతో యోగి ఆ యోగమును (దృఢ) నిశ్చయముతో అభ్యసించవలెను.

తం విద్యాద్ విజానీయాద్ **దుఃఖసంయోగ వియోగమ్,** దుఃఖైః సంయోగో దుఃఖ సంయోగః, తేన వియోగో దుఃఖసంయోగవి యోగః, తం దుఃఖసంయోగవియోగమ్, **యోగః** ఇతి ఏవ **సంజ్ఞితం** విపరీతలక్షణేన విద్యాద్ విజానీయాద్ ఇతి అర్థః।।

ఆ యోగము దుఃఖసంయోగవియోగమని తెలియవలెను. అంటే, దుఃఖములతోడి కలయికతో వియోగమే (విడిపోవుటయే) యోగమనే పేరుతో వ్యవహరించబడుచున్నదని తెలియవలెను అని యర్థము. యోగశబ్దమునకు విపరీతలక్షణ (ముఖ్యార్థమును విడిచిపెట్టి విరుద్ధార్థమును కలిగించుట) చే వియోగము (విడిపోవుట) అనే అర్థము స్వీకరించబడుచున్నది.

అవతారిక : యోగఫలమ్ ఉపసంహృత్య పునః అన్వారంభేణ యోగస్య కర్తవ్యతా ఉచ్యతే, నిశ్చయానిర్వేదయోః యోగసాధనత్వవిధానార్థమ్ ---

యోగముయొక్క ఫలము (ఆత్మానందము, ఆత్మతుష్టి) ను ఉపసంహారము చేసి (15వ శ్లోకము) మరల ఆరంభించి యోగమును అభ్యసించవలెనని ఇంకో విధముగా చెప్పబడుచున్నది. దీని ప్రయోజనము నిశ్చయమును, ఉద్వేగము (నిరాశ) లేకుండుటను విధించుటయే.

సః యథోక్తఫలో **యోగో నిశ్చయేన** అధ్యవసాయేన **యోక్తవ్యః అనిర్విణ్ణచేతసా**। న నిర్విణ్ణమ్ అనిర్విణ్ణమ్। కిం తత్? చేతః, తేన నిర్వేదరహితేన చేతసా చిత్తేన ఇతి అర్థః।। 23

పైన చెప్పబడిన ఫలము గల అట్టి యోగము ఉద్వేగము (నిరాశ) లేని మనస్సు గల యోగిచే నిశ్చయబుద్ధితో అభ్యసించ బడవలెను. నిర్విణ్ణము (నిరాశతో కూడినది) కానిది అనిర్విణ్ణము. ఏమది? మనస్సు. అట్టి నిర్విణ్ణము కాని చిత్తముతో (ధ్యానయోగమును అభ్యసించవలెను) అని యర్థము.

అవతారిక : కిం చ ---

ఇంతే గాక ---

సంకల్పప్రభవాన్ కామాంస్త్యక్త్వా సర్వానశేషతః ।
మనసైవేంద్రియగ్రామం వినియమ్య సమంతతః ।। 24

(ప్రాపంచిక) సంకల్పమునుండి పుట్టే కామనలనన్నింటినీ విడిచిపెట్టి, ఇంద్రియముల సముదాయమును అన్ని వైపుల (విషయముల) నుండి విశేషముగా మనస్సు (వివేకబుద్ధి) తోనే నిగ్రహించి (నిగ్రహించవలెను).

సంకల్పప్రభవాన్, సంకల్పః ప్రభవో యేషాం కామానాం తే సంకల్పప్రభవాః **కామాః తాన్ త్యక్త్వా** పరిత్యజ్య **సర్వాన్ అశేషతో** నిర్లేపేన।।

అవతారిక : కిం చ ---

మనసా ఏవ వివేకయుక్తేన **ఇంద్రియగ్రామమ్** ఇంద్రియసముదాయం **వినియమ్య** నియమనం కృత్వా **సమంతతః** సమంతాత్।। 24

కామనలు సంకల్పమునుండి పుట్టును గనుక అవి సంకల్పప్రభవములనబడును. వాటిని అన్నింటినీ, అంటే శేషము లేకుండా, నిర్లేప (అసంగ)భావముతో విడిచిపెట్టి-

ఇంతేగాక ---

వివేకముతో కూడిన మనస్సుతోనే ఇంద్రియముల సముదాయమును అన్ని వైపులనుండి నిగ్రహించి --.

శనైశ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్ ।। 25

ధైర్యముతో నిలబెట్టబడిన (కూడుకున్న) బుద్ధితో మెల్లమెల్లగా ఉపరతి (ప్రాపంచిక సంకల్పముల చాలింపు) ని చేయవలెను. మనస్సును ఆత్మ (స్వరూపము) నందు విలీనము చేసి, దేనినైననూ సంకల్పించరాదు.

శనైః శనైః న సహసా **ఉపరమేద్** ఉపరతిం కుర్యాత్। కయా? **బుద్ధ్యా**। కింవిశిష్టయా? **ధృతిగృహీతయా**, ధృత్యా ధైర్యేణ గృహీతయా ధృతిగృహీతయా, ధైర్యేణ యుక్తయా ఇతి అర్థః। **ఆత్మసంస్థమ్**, ఆత్మని సంస్థితమ్ ఆత్మా ఏవ సర్వం న తతః అన్యత్ కించిద్ అస్తి ఇతి ఏవమ్ ఆత్మ సంస్థమ్, **మనః కృత్వా**, **న కించిద్ అపి చింతయేద్**। ఏష యోగస్య పరమో విధిః।। 25

అవతారిక : తత్ర ఏవమ్ ఆత్మసంస్థం మనః కర్తుం ప్రవృత్తో యోగీ ---

మెల్ల మెల్లగా, హడావుడిగా కాదు, ఉపరతిని చేయవలెను. దేనితో? బుద్ధితో. దేనితో గూడిన బుద్ధితో? ధృతి అంటే ధైర్యము. ధైర్యముతో కూడిన బుద్ధితో అని యర్థము. సర్వము ఆత్మయే, ఆత్మకంటె భిన్నముగా ఏదీ లేదు, అని ఈ విధముగా మనస్సును ఆత్మయందు నిలిచియుండునట్లుగా చేసి, దేనినైననూ సంకల్పించరాదు. ఇది (మనస్సుయొక్క నిశ్చలస్థితి) యోగముయొక్క సర్వోత్కృష్టమైన విధి.

అప్పుడు (యోగము ఆరంభించినప్పుడు) ఈ (పైన చెప్పిన) విధముగా మనస్సును ఆత్మ (స్వరూపము) యందు విలీనము చేయుటకు ప్రవర్తిల్లిన యోగి ---

యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరమ్ ।
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్ ।। 26

చంచలము, అస్థిరము అగు మనస్సు ఏయే నిమిత్తముగా పారిపోవునో, ఈ మనస్సును ఆయా నిమిత్తమునుండి నిగ్రహించి ఆత్మ (స్వరూపము) యందు మాత్రమే వశమగునట్లు చేయవలెను.

యతో యతో యస్మాద్ యస్మాత్ నిమిత్తాద్ శబ్దాదేః **నిశ్చరతి** నిర్గచ్ఛతి స్వభావదోషాద్ **మనః చంచలమ్** అత్యర్థం చలమ్ అతః ఏవ **అస్థిరం తతః తతః** తస్మాత్ తస్మాద్ శబ్దాదేః నిమిత్తాత్ **నియమ్య** తత్ తద్ నిమిత్తం యాథాత్మ్యనిరూపణేన

మనస్సు సహజదోషము (రాగద్వేషాది) వలన అతిశయించి చలనస్వభావము కలిగియుండును. అస్థిరమైన ఆ మనస్సు శబ్దము-రూపము మొదలైన ఏయే నిమిత్తము (మనస్సు చెదిరి పోవుటకు హేతువు) ను బట్టి పారిపోవునో, శబ్దము-రూపము మొదలైన ఆయా నిమిత్తమునుండి నిగ్రహించి --. అంటే ఆయా నిమిత్తముయొక్క యథార్థతత్త్వము (వినాశి, కేవలము నామ

ఆభాసీకృత్య వైరాగ్యభావనయా చ ఏతద్ మనః **ఆత్మని ఏవ వశం నయేద్** ఆత్మవశ్యతామ్ ఆపాదయేత్। ఏవం యోగాభ్యాసబలాద్ యోగినః ఆత్మని ఏవ ప్రశామ్యతి మనః।। 26

రూపములు మాత్రమే) ను పరిశీలించుట ద్వారా అది ఆభాస (ఉత్తి నీడ తప్ప యథార్థము కాదు) అని తెలుసుకొని, దానికి వైరాగ్యభావనను తోడు చేసి, ఈ మనస్సును ఆత్మయందే వశమగునట్లు చేయాలి, అంటే మనస్సు తన స్వరూపమునకు వశమగునట్లు చేయాలి. ఈ విధముగా ధ్యానయోగముయొక్క అభ్యాసముయొక్క బలము వలన యోగియొక్క మనస్సు ఆత్మయందే శాంతము (విలీనము) అగును.

ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ।
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ।। 27

చల్లారిన రజోగుణము కలిగి, కల్మషములు లేనివాడై ప్రశాంతమైన మనస్సు గల ఈ యోగిని నిశ్చయముగా ఉత్తమమగు ఆనందము పొందును. ఈ యోగి బ్రహ్మమైనవాడు.

ప్రశాంతమనసమ్, ప్రశాంతం మనో యస్య సః ప్రశాంతమనాః, తం ప్రశాంతమనసమ్, **హి ఏనం యోగినం సుఖమ్ ఉత్తమమ్** నిరతిశయమ్ **ఉపైతి** ఉపగచ్ఛతి। **శాంతరజసం** ప్రక్షీణమోహాదిక్లేశరజసమ్ ఇతి అర్థః। **బ్రహ్మభూతమ్,** జీవన్ముక్తం బ్రహ్మ ఏవ సర్వం ఇతి ఏవం నిశ్చయవంతం బ్రహ్మభూతమ్, **అకల్మషమ్** అధర్మాదివర్జితమ్।। 27

ప్రశాంతమైన మనస్సు గల ఈ యోగిని నిశ్చయముగా సర్వాతిశాయియగు ఆనందము పొందును. చల్లారిన రజోగుణము గల యోగిని, అంటే పూర్తిగా సన్నగిల్లిన మోహము-రాగము మొదలైన చిత్తక్లేశముల ధూళి (రజోగుణము) గలవాడు అని యర్థము. బ్రహ్మభూతుడైన యోగి, అంటే జీవించియుండగనే ముక్తుడు. సర్వము బ్రహ్మయే అనే నిశ్చయజ్ఞానము గలవాడు బ్రహ్మభూతుడనబడును. కల్మషము లేని యోగిని, అంటే అధర్మము-శోకము మొదలైనవి లేని యోగిని, బ్రహ్మానందము పొందును.

యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః ।
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యంతం సుఖమశ్నుతే ।। 28

తొలగిపోయిన కల్మషములు గల యోగి ఈ విధముగా సర్వకాలములయందు చిత్తమును ఏకాగ్రము చేయువాడై పరబ్రహ్మతో సమ్మేళనము గల అనంతమగు ఆనందమును అనాయాసముగా పొందును.

యుంజన్ ఏవం యథోక్తేన క్రమేణ **యోగీ** యోగాంతరాయవర్జితః **సదా ఆత్మానం విగతకల్మషో** విగతపాపః **సుఖేన** అనాయాసేన **బ్రహ్మసంస్పర్శమ్,** బ్రహ్మణా పరేణ సంస్పర్శో యస్య తద్ బ్రహ్మసంస్పర్శమ్, **సుఖమ్ అత్యంతమ్,** అంతమ్ అతీత్య వర్తతే ఇతి అత్యంతమ్, ఉత్కృష్టం నిరతిశయమ్ **అశ్నుతే** వ్యాప్నోతి।। 28

అవతారిక : ఇదానీం యోగస్య యత్ ఫలం బ్రహ్మైకత్వదర్శనం సర్వసంసార విచ్ఛేదకారణం తత్ ప్రదర్శ్యతే ---

ఈ విధముగా పైన (24-25 శ్లోకాలు) చెప్పిన క్రమముచే యోగి యోగమునకు వచ్చే (రాగద్వేషాది) విఘ్నములను అధిగమించినవాడై సర్వకాలములయందు చిత్తమును సమాహితము చేయును. ఆ యోగి ఆయాసము లేకుండా పరబ్రహ్మతో సంస్పర్శము (సంలీనము) గల ఆనందమును పొందును. ఉత్కృష్టమగు (విషయస్పర్శ లేని) ఆ ఆనందము అంతమయ్యేది కాదు. దానిని మించినది లేదు.

బ్రహ్మ-ఆత్మఅభేదముయొక్క సాక్షాత్కారమే యోగమునకు ఫలము. సకలమగు సంసారము నశించుటకు కారణమదియే. ఆ ఫలము ఇప్పుడు నిరూపించబడుచున్నది ---

సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని ।
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్రసమదర్శనః ।। 29

యోగము (సమాధానము) తో కూడిన చిత్తము గల యోగి సకలప్రాణులయందుండే తన స్వరూపమును, సకలప్రాణులను తన స్వరూపమునందు దర్శించును. ఆతడు సర్వమునందు సమమగు బ్రహ్మను దర్శించును.

సర్వభూతస్థం సర్వేషు భూతేషు స్థితమ్, స్వమ్ **ఆత్మానం సర్వభూతాని చ ఆత్మని** బ్రహ్మాదీని స్తంబపర్యంతాని చ సర్వభూతాని ఆత్మని ఏకతాం గతాని **ఈక్షతే** పశ్యతి **యోగ యుక్తాత్మా** సమాహితాంతఃకరణః **సర్వత్రసమ దర్శనః** సర్వేషు బ్రహ్మాదిస్థావరాంతేషు విషమేషు సర్వభూతేషు సమం నిర్విశేషం బ్రహ్మాత్మైకత్వవిషయం దర్శనం జ్ఞానం యస్య సః సర్వత్రసమదర్శనః।। 29

సమాహితమైన అంతఃకరణము గల యోగి బ్రహ్మదేవునితో మొదలిడి క్రిమికీటకాదుల వరకు ఉండే సకలప్రాణులయందు ఉన్న తన స్వరూపమును దర్శించును. మరియు సకల ప్రాణులను తన స్వరూపమునందు అభేదమును పొందినవిగా దర్శించును. బ్రహ్మదేవునితో మొదలిడి చెట్టుచేమల వరకు గల సకలప్రాణులు తరతమభేదములు గలవియే అయినా, ఆ యోగి సర్వమునందు సమముగా, అంటే విశేషములకు అతీతముగా, ఉండే పరబ్రహ్మను దర్శించును. పరబ్రహ్మ మరియు ఆత్మ ఒక్కటియే అనే సాక్షాత్కారము ఆతనికి గలదు.

అవతారిక : ఏతస్య ఆత్మైకత్వదర్శనస్య ఫలమ్ ఉచ్యతే ---

ఈ బ్రహ్మ-ఆత్మ-అభేదముయొక్క సాక్షాత్కారమునకు ఫలము చెప్పబడుచున్నది ---

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ।। 30

ఎవడైతే సర్వమునందు నన్ను చూచునో, మరియు సర్వమును నాయందు చూచునో, అట్టివానికి నేను కనబడకుండా ఉండను. ఆతడు కూడా నాకు కనబడకుండా ఉండడు.

యో మాం పశ్యతి వాసుదేవం సర్వస్య ఆత్మానం **సర్వత్ర** సర్వేషు భూతేషు **సర్వం చ** బ్రహ్మాదిభూతజాతం **మయి** సర్వాత్మని **పశ్యతి, తస్య** ఏవమ్ ఆత్మైకత్వదర్శినః **అహమ్** ఈశ్వరో **న ప్రణశ్యామి** న పరోక్షతాం గమిష్యామి। **సః చ మే న ప్రణశ్యతి** సః చ విద్వాన్ మమ వాసుదేవస్య న ప్రణశ్యతి న పరోక్షీభవతి। తస్య చ మమ చ ఏకాత్మకత్వాత్। స్వాత్మా హి నామ ఆత్మనః ప్రియః ఏవ భవతి, యస్మాద్ చ అహమ్ ఏవ సర్వాత్మైకత్వదర్శీ।। 30

వాసుదేవుడనగు (అద్వయసద్ఘనుడు, చైతన్యఘనుడు) నేను సర్వమునకు ఆత్మ (సారతత్త్వము) ను. ఎవడైతే నన్ను సకలప్రాణులయందు, మరియు సకలమునకు ఆత్మయగు నాయందు బ్రహ్మదేవునితో మొదలిడి ప్రాణిసముదాయమును దర్శించునో, ఈ విధముగా అద్వయ-ఆత్మయే సర్వము అని దర్శించే ఆ యోగికి ఈశ్వరుడను (ఆనందఘనుడను) అగు నేను పరోక్షము కాబోను. ఆ జ్ఞాని కూడా వాసుదేవుడనగు నాకు పరోక్షుడు కాబోడు. ఎందుకంటే, ఆతనికి నాకు ఆత్మ ఒక్కటియే. ఏలయనగా, తన స్వరూపమనేది తనకు ప్రియమైనదియే అగును. పైగా, సర్వమును అద్వయ-ఆత్మరూపముగా దర్శించే యోగి నేనే అగుచున్నాడు.

సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః ।
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే ।। 31

ఎవడైతే ఏకత్వ (అభేద) భావనను ఆశ్రయించినవాడై సకలప్రాణులయందు ఉండే నన్ను భజించునో, అట్టి యోగి సర్వప్రకారములుగా ఉంటున్నవాడే అయిననూ, నాయందు ఉండును.

ఇతి ఏతత్ పూర్వశ్లోకార్థం సమ్యగ్దర్శనమ్

ఎవడైతే --- నన్ను భజించునో అని ఈ విధముగా గడచిన శ్లోకముయొక్క తాత్పర్యమైన సమ్యగ్దర్శనము (సర్వమునందు

అనూద్య తత్ఫలం మోక్షః అభిధీయతే। సర్వథా సర్వప్రకారైః **వర్తమానః అపి** సమ్యగ్దర్శీ **యోగీ మయి** వైష్ణవే పరమే పదే **వర్తతే**। నిత్యముక్తః ఏవ సః। న మోక్షం ప్రతి కేనచిత్ ప్రతిబధ్యతే ఇతి అర్థః।। 31

అవతారిక : కిం చ అన్యత్ ---

ఈశ్వరుని దర్శించుట) ను మరల చెప్పి, దాని ఫలమైన మోక్షము చెప్పబడుచున్నది. సమ్యగ్దర్శనము గల యోగి సర్వ ప్రకారములుగా ఉంటున్నవాడే అయిననూ, వైష్ణవపరమపదము (విష్ణువునకు అంటే వ్యాపకపరమాత్మకు చెందిన, సర్వము తానే అయిన, సర్వోత్తమమగు ప్రాప్యము; జీవన్ముక్తి) అగు నాయందే ఉంటున్నాడు. ఆతడు సర్వదా ముక్తుడే. మోక్షమును గురించి ఏదైననూ ఆ యోగికి ప్రతిబంధకము లేదు అని యర్థము.

ఇంతేగాక, మరియొక విషయము గలదు ---

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ।। 32

ఓ అర్జునా! ఎవడైతే సకలప్రాణులయందు సుఖమును గాని, దుఃఖమును గాని, తనతోడి పోలికతో సమానముగా చూచునో, ఆతడు పరమయోగి అని (మహాత్ములచే) స్వీకరించబడినాడు.

ఆత్మౌపమ్యేన, ఆత్మా స్వయమ్ ఏవ ఉపమీయతే (అనయా) ఇతి ఉపమా, తస్యాః ఉపమాయాః భావః ఔపమ్యమ్, తేన ఆత్మౌపమ్యేన। **సర్వత్ర** సర్వభూతేషు **సమం** తుల్యం **పశ్యతి యః అర్జున**।।

అవతారిక : సః చ కిం సమం పశ్యతి? ఇతి ఉచ్యతే ---

యథా మమ **సుఖమ్** ఇష్టం తథా సర్వప్రాణినాం సుఖమ్ అనుకూలమ్। **వా**శబ్దః చార్థే। **యది వా** యత్ చ **దుఃఖం** మమ ప్రతికూలమ్ అనిష్టం యథా తథా సర్వప్రాణినాం దుఃఖమ్ అనిష్టం ప్రతికూలమ్ ఇతి ఏవమ్ ఆత్మౌపమ్యేన సుఖదుఃఖే అనుకూలప్రతికూలే తుల్యతయా సర్వభూతేషు సమం పశ్యతి। న కస్యచిత్ ప్రతికూలమ్ ఆచరతి, అహింసకః ఇతి అర్థః। యః ఏవమ్ అహింసకః సమ్యగ్దర్శననిష్ఠః **సః యోగీ పరమః** ఉత్కృష్టో **మతః** అభిప్రేతః సర్వయోగినాం మధ్యే।। 32

అవతారిక : ఏతస్య యథోక్తస్య సమ్యగ్దర్శనలక్షణస్య యోగస్య దుఃఖసంపాద్యతామ్ ఆలక్ష్య శుశ్రూషుః ధ్రువం తత్ప్రాప్త్యుపాయమ్ ---

దీనిచే పోల్చబడుచున్నది అనే వ్యుత్పత్తిని బట్టి ఉపమా అంటే పోలిక. తానే స్వయముగా పోలిక. ఓ అర్జునా! ఎవడైతే ఆ విధముగా తననే పోలికగా చేసుకొని, సకలప్రాణులయందు సమానముగా చూచునో --.

ఆతడైతే దేనిని సమానముగా చూచును? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

ఎల్లాగైతే నాకు సుఖము అభీష్టమో, అదే విధముగా సకలప్రాణులకు సుఖము అనుకూలము. వా అనే పదమునకు (ఇక్కడ) చ - కూడా అని యర్థము. యది వా - ఏదైతే, నాకు దుఃఖమో, అంటే ప్రతికూలము గనుక ఎల్లాగైతే ఇష్టము కానిదో, అదే విధముగా సకలప్రాణులకు దుఃఖము ఇష్టము కానిది, ప్రతికూలము. ఈ విధముగా తనతోడి పోలికతో సకలప్రాణులయందు సుఖదుఃఖములను సమానముగా అనుకూలప్రతికూలములుగా, తనతోడి సమముగా, చూచును. ఏ ప్రాణికైననూ ప్రతికూలమును చేయడు, హింసను చేయనివాడు అని యర్థము. ఎవడైతే ఈ విధముగా హింసను చేయనివాడో, సర్వమునందు ఈశ్వరుని దర్శించుటయందు నిష్ఠ గలవాడో, ఆ యోగి యోగులందరి మధ్యలో చాలా గొప్పవాడు అని (నా - భగవానుని) మతము అంటే అభిప్రాయము (సిద్ధాంతము).

పైన చెప్పిన విధముగా సర్వమును ఆత్మరూపముగా దర్శించుట అనే యోగమును సంపాదించుట చాలా కఠినము అని అర్జునుడు గమనించినాడు. ఆ యోగము నిశ్చయముగా లభించే ఉపాయమును వినగోరువాడై ---

అర్జున ఉవాచ । యోఽయం యోగస్త్వయా ప్రోక్తస్సామ్యేన మధుసూదన ।
ఏతస్యాహం న పశ్యామి చంచలత్వాత్ స్థితిం స్థిరామ్ ।। 33

అర్జునుడిట్లు పలికెను --- మధుకైటభులను సంహరించిన (రాగద్వేషములను జయించిన) ఓ శ్రీకృష్ణా! సమత్వము లక్షణముగా గల ఏ ఈ యోగము నీచే చెప్పబడినదో, దీనికి స్థిరమైన స్థితిని నేను కానరాకున్నాను. ఏలయనగా, మనస్సు చంచలమైనది.

యః అయం యోగః త్వయా ప్రోక్తః సామ్యేన సమత్వేన హే **మధుసూదన ఏతస్య** యోగస్య **అహం న పశ్యామి** న ఉపలభే **చంచలత్వాత్** మనసః। కిమ్? **స్థిరామ్** అచలాం **స్థితిమ్**। ప్రసిద్ధమ్ ఏతత్।। 33

ఓ మధుసూదనా! సమత్వము లక్షణముగా గల ఏ ఈ యోగము నీచే చెప్పబడినదో, ఈ యోగమును నేను కానరాకున్నాను. ఏమిటి? మనస్సు చంచలమగుట వలన, స్థిరమైన స్థితిని భావించలేకున్నాను. (చంచలమైన మనస్సునందు సమత్వము దుష్కరము అనే) ఈ విషయము ప్రసిద్ధమే.

చంచలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్ ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ।। 34

ఓ శ్రీకృష్ణా! మనస్సు చంచలమని ప్రసిద్ధమే. బలీయమైన మనస్సు హింస పెట్టును. మనస్సు చాల గట్టిది. దానిని నిగ్రహించుట వాయువును మూట గట్టుట వలె చాలా కఠినమైనదని నేను తలంచుచున్నాను.

చంచలం హి మనః, కృష్ణ ఇతి కృషతేః విలేఖనార్థస్య రూపమ్। భక్తజనపాపాదిదోషాకర్షణాత్ కృష్ణః। న కేవలమ్ అత్యర్థం చంచలం **ప్రమాథి** చ ప్రమథనశీలమ్। ప్రమథ్నాతి శరీరమ్, ఇంద్రియాణి చ విక్షిపతి పరవశీకరోతి। కిం చ **బలవద్** న కేనచిద్ నియంతుం శక్యమ్। కిం చ **దృఢం** తంతునాగవద్ అచ్ఛేద్యమ్। **తస్య** ఏవంభూతస్య మనసః **అహం నిగ్రహం** నిరోధం **మన్యే వాయోః ఇవ**। యథా వాయోః దుష్కరో నిగ్రహః తతః అపి మనసో **దుష్కరం మన్యే** ఇతి అభిప్రాయః।। 34

ఓ శ్రీకృష్ణా! మనస్సు నిశ్చయముగా చంచలమైనది. కృష్ణ అనే పదము ఒకదానిని కోసుకుంటూ పోవుట అనే అర్థము గల కృష ధాతువుయొక్క రూపము. భక్తజనుల పాపములు-శోకములు మొదలైన దోషములను పూర్తిగా నివృత్తి చేయుట వలన కృష్ణునకు ఆ పేరు వచ్చినది. కేవలము చాలా చంచలమగుటయే గాక, మనస్సు అధికముగా హింస (క్షోభ) పెట్టునది కూడా. మనస్సు దేహమును హింసించును, ఇంద్రియములను కూడ పలు దిక్కులకు విసిరివేసి పరవశము చేయును. ఇంతేగాక, మనస్సు బలీయమైనది, అంటే ఎవరికైననూ దానిని నియంత్రించుట శక్యము కాదు. ఇంతే గాక, మనస్సు దృఢమైనది, అంటే తిమింగిలము వలె ఛేదించ శక్యము కానిది. ఈ విధమైన మనస్సుయొక్క నిరోధము వాయువుయొక్క నిరోధము వంటిదని నేను తలచెదను. వాయువును మూట గట్టుట ఎట్లు చాలా కఠినమో, అంతకంటె కూడా మనస్సును నిగ్రహించుట కఠినమని నేను భావిస్తున్నాను, అని భావము.

అవతారిక : ఏవమ్ ఏతద్ యథా బ్రవీషి -

నీవు ఏ ప్రకారంగా (మనస్సును నిగ్రహించుట దుర్ఘటమని) వర్ణిస్తున్నావో, ఇది ఇటులనే (యథార్థము) ---

శ్రీభగవానువాచ । అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే ।। 35

శ్రీకృష్ణ భగవానుడిట్లు పలికెను --- గొప్ప బాహువులు గల ఓ అర్జునా! చలమైన మనస్సును నిగ్రహించుట చాల కఠినము, సందేహము లేదు. ఓ కుంతీపుత్రా! కానైతే అభ్యాసముచే మరియు వైరాగ్యముచే (మనస్సు) నిగ్రహించబడును.

అసంశయం న అస్తి సంశయో **మనో** దుర్నిగ్రహం **చలమ్** ఇత్యత్ర హే **మహాబాహో**। కింతు **అభ్యాసేన తు**, అభ్యాసో నామ చిత్తభూమౌ కస్యాంచిత్ సమానప్రత్యయావృత్తిః చిత్తస్య। వైరాగ్యం నామ దృష్టాదృష్టేష్టభోగేషు దోషదర్శనాభ్యాసాద్ వైతృష్ణ్యమ్। తేన చ **వైరాగ్యేణ గృహ్యతే** విక్షేపరూపః ప్రచారః చిత్తస్య। ఏవం తద్ మనో గృహ్యతే నిగృహ్యతే నిరుధ్యతే ఇతి అర్థః।। 35

అవతారిక : యః పునః అసంయతాత్మా తేన ---

మనస్సు చలము, (కావున) నిగ్రహించుట చాల కఠినము అనే ఈ విషయమునందు సంశయము లేదు. కానైతే అభ్యాసముచే (నిగ్రహించబడును). అభ్యాసమనగా ఒకానొక చిత్తభూమి (ధ్యేయము) యందు సమానమైన చిత్తముయొక్క ప్రత్యయమును ఆవృత్తి చేయుట; అంటే ఏదో ఒక ధ్యేయము (ధ్యానించదగిన విషయము) ను యెన్నుకొని ఇతర సంకల్పములు అడ్డుపడకుండా మరల మరల దానినే భావన చేయుట. కనబడే (ఇహలోక) మరియు కనబడని (పరలోక) భోగములయందు దోషము (వినాశిత్వము ఇత్యాది) గలదని దర్శించుటను అభ్యసించుట వలన వాటిపై ఉండే తృష్ణ తొలగి పోవుటయే వైరాగ్యమనబడును. అట్టి వైరాగ్యముచే కూడ చిత్తముయొక్క విక్షేపము (పలు విషయములపైకి వేగముగా ప్రసరించుట) అనే ప్రచారము నిగ్రహించబడును. ఈ విధముగా (అభ్యాసవైరాగ్యములచే) ఆ మనస్సు నిరోధించబడునని యర్థము.

ఎవడైతే మనస్సును నిగ్రహించలేదో, వానిచే ---

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ।
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః ।। 36

నిగ్రహించబడని మనస్సు గలవానిచే యోగము (ఆత్మనిష్ఠ) చాల కఠినముగా పొందబడునని నా అభిప్రాయము. కాని, దీనికి భిన్నముగా, ప్రయత్నము చేయుచున్నవాడై ఉపాయము (ఆసనాదులు) వలన వశము చేసుకొనబడిన మనస్సు గలవానిచే యోగము పొందుటకు శక్యమైనది.

అసంయతాత్మనా, అభ్యాసవైరాగ్యాభ్యాం అసంయతః ఆత్మా అంతఃకరణం యస్య సః అయమ్ అసంయతాత్మా, తేన అసంయతాత్మనా, **యోగో దుష్ప్రాపో** దుఃఖేన ప్రాప్యతే **ఇతి మే మతిః**। యః తు పునః వశ్యాత్మా, అభ్యాసవైరాగ్యాభ్యాం వశ్యత్వమ్ ఆపాదితః ఆత్మా మనో యస్య సః అయం వశ్యాత్మా, తేన **వశ్యాత్మనా**, **తు యతతా** భూయః అపి ప్రయత్నం కుర్వతా **శక్యః అవాప్తుం** యోగః **ఉపాయతో** యథోక్తాద్ ఉపాయాత్।। 36

అవతారిక : తత్ర యోగాభ్యాసాంగీకరణేన పరలోకేహలోకప్రాప్తినిమిత్తాని కర్మాణి సన్న్యస్తాని। యోగసిద్ధిఫలం చ మోక్షసాధనం సమ్యగ్దర్శనం న ప్రాప్తమ్ ఇతి యోగీ యోగమార్గాద్ మరణకాలే చలితచిత్తః ఇతి తస్య నాశమ్ ఆశంక్య ---

ఎవని అంతఃకరణము అభ్యాసవైరాగ్యములచే నిగ్రహించబడలేదో, అట్టివాడు అసంయతాత్ముడు. అట్టివాడు (సమ్యగ్దర్శనమనే) యోగమును పొందుట చాలా కఠినమని నా (భగవానుని) అభిప్రాయము. కాని, దీనికి భిన్నముగా, ఎవడైతే అభ్యాసవైరాగ్యములచే మనస్సును వశము చేసుకున్నాడో అట్టివాడు వశ్యాత్ముడు. వశ్యాత్ముడైతే మరల మరింత ప్రయత్నమును చేయువాడై, పైన చెప్పిన ఆసనము మొదలైన ఉపాయము వలన యోగము (బ్రహ్మనిష్ఠ) ను పొందుట శక్యమే.

అది యట్లుండ, ఒకానొకడు ధ్యానయోగాభ్యాసమును స్వీకరించుట ద్వారా పరలోక-ఇహలోకములను చక్కబెట్టే కర్మలను విడిచిపెట్టినాడనుకొనుడు. ఆ యోగము సిద్ధించినట్లైతే లభించే ఫలము సమ్యగ్దర్శనము (సర్వత్రా ఈశ్వరుని దర్శించుట). అట్టి దర్శనము వలన మోక్షము కలుగును. కాని, ఆ సాధకునకు ఆ సమ్యగ్దర్శనము సిద్ధించలేదనుకొనుడు. ఇంతలో ఆ యోగి మరణించే సమయము ఆసన్నమయ్యెను. ఆ మరణకాలమునందు చిత్తము యోగమార్గమునుండి చెదిరి పోవుటచే, ఆతడు సర్వమును కోల్పోవును, అని ఆశంకించి ---

అర్జున ఉవాచ । అయతిశ్శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ।। 37

అర్జునుడిట్లు పలికెను --- ఓ శ్రీకృష్ణా! శ్రద్ధతో కూడినవాడే అయిననూ ప్రయత్నము లేనివాడై ధ్యానయోగము నుండి చెదిరిపోయిన మనస్సు గలవాడు యోగముయొక్క సిద్ధిని పొందజాలక ఏ గతిని పొందును?

అయతిః అప్రయత్నవాన్ యోగమార్గే శ్రద్ధయా ఆస్తిక్యబుద్ధ్యా చ **ఉపేతో యోగాద్** అంతకాలే అపి చలితం మానసం మనో యస్య సః **చలితమానసో** భ్రష్టస్మృతిః సః **అప్రాప్య యోగసంసిద్ధిం** యోగఫలం సమ్యగ్దర్శనం **కాం గతిం** హే **కృష్ణ గచ్ఛతి?** 37

యోగమార్గమునందు శ్రద్ధ, అంటే ఆస్తిక్య (యోగముచే పొందదగిన సిద్ధి కలదు అనే) బుద్ధి ఉన్నవాడు, కాని అయతి, అంటే ప్రయత్నము లేనివాడు, మరణకాలమునందు కూడా యోగము (చిత్తైకాగ్రత) నుండి చలించిపోయిన మనస్సు గలవాడు, జారిపోయిన స్మృతి గలవాడు. అట్టి యోగి యోగసిద్ధిని, అంటే ధ్యానయోగమునకు ఫలమైన సమ్యగ్దర్శనమును, పొందలేడు. ఓ శ్రీకృష్ణా! అట్టివాడు ఏ గతి (ఫలము) ని పొందును?

కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి ।। 38

గొప్ప బాహువులు గల ఓ శ్రీకృష్ణా! (యోగమునందు) ప్రతిష్ఠ (స్థైర్యము) లేనివాడై బ్రహ్మయొక్క మార్గమునందు వ్యామోహపడి రెండింటికీ చెడ్డవాడై, (గాలిచే) చెదిరిపోయిన మేఘశకలము వలె, నశించిపోడా?

కచ్చిత్ కిం న **ఉభయవిభ్రష్టః** కర్మమార్గాద్ యోగమార్గాత్ చ విభ్రష్టః సన్ **ఛిన్నాభ్రమ్ ఇవ నశ్యతి?** కిం వా న నశ్యతి? **అప్రతిష్ఠో** నిరాశ్రయో హే **మహాబాహో విమూఢః** సన్ **బ్రహ్మణః పథి** బ్రహ్మప్రాప్తిమార్గే।। 38

కర్మమార్గమునుండి, యోగమార్గమునుండి కూడా చెడినవాడై చెదిరిపోయిన మేఘశకలము వలె నశించిపోడా? (పురుషార్థమునకు అయోగ్యుడు అయిపోడా?) గొప్ప బాహుబలము గల ఓ శ్రీకృష్ణా! ప్రతిష్ఠ (ఆశ్రయము) లేనివాడై బ్రహ్మయొక్క మార్గమునందు, అంటే బ్రహ్మను పొందే (సమ్యగ్దర్శన) మార్గమునందు వ్యామోహపడినవాడై ఉభయభ్రష్టుడు కాడా?

ఏతన్మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః ।
త్వదన్యస్సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ।। 39

ఓ శ్రీకృష్ణా! నా ఈ సంశయమును నిశ్శేషముగా నీవు పోగొట్ట తగుదువు. ఏలయనగా, నీకంటె వేరొకడు ఈ సంశయమును పోగొట్టువాడు సంభవము కాదు.

ఏతత్ మే మమ **సంశయం కృష్ణ ఛేత్తుమ్** అపనేతుమ్ **అర్హసి అశేషతః। త్వదన్యః** త్వత్తః అన్యః ఋషిః దేవో వా **ఛేత్తా** నాశయితా **సంశయస్య అస్య న హి** యస్మాద్ **ఉపపద్యతే** సంభవతి। అతః త్వమ్ ఏవ ఛేత్తుమ్ అర్హసి ఇతి అర్థః।। 39

ఓ శ్రీకృష్ణా! నా ఈ సంశయమును నిశ్శేషముగా తొలగించుటకు నీవు తగుదువు. ఏలయనగా, నీకంటె మరియొకడు ఋషి గాని, దేవత గాని, ఈ సంశయమును పోగొట్టగలవాడు సంభవము కాదు. కావున, నీవు మాత్రమే (ఈ సంశయమును) పోగొట్టుటకు తగుదువు, అని యర్థము.

శ్రీభగవానువాచ । పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి ।। 40

శ్రీకృష్ణ భగవానుడిట్లు పలికెను --- ఓ కుంతీపుత్రా! వానికి ఈ లోకమునందు గాని, పరలోకమునందు కాని వినాశము లేనే లేదు. నాయనా! ఏలయనగా, శుభకర్మను చేయువాడెవడైననూ చెడు గతిని పొందడు.

హే పార్థ న ఏవ ఇహ లోకే న అముత్ర

ఓ కుంతీపుత్రా! ఆ యోగభ్రష్టునకు ఈ లోకమునందు గాని,

పరస్మిన్ వా లోకే వినాశః తస్య విద్యతే న అస్తి। నాశో నామ పూర్వస్మాద్ హీనజన్మప్రాప్తిః। సః యోగభ్రష్టస్య న అస్తి। న హి యస్మాత్ కల్యాణకృత్ శుభకృత్ కశ్చిద్ దుర్గతిం కుత్సితాం గతిం హే తాత। తనోతి ఆత్మానం పుత్రరూపేణ ఇతి పితా తాతః ఉచ్యతే। పితా ఏవ పుత్రః ఇతి పుత్రః అపి తాతః ఉచ్యతే। శిష్యః అపి పుత్రః ఉచ్యతే। గచ్ఛతి।। 40

అవతారిక : కిం తు అస్య భవతి ---

లేదా పరలోకమునందు గాని వినాశము లేదు. నాశము అంటే ఇదివరలో ఉన్న జన్మ కంటె హీనమైన (పశుపక్ష్యాది) జన్మను పొందుట. అది యోగభ్రష్టునకు కలుగదు. నాయనా! ఎందుకంటే, శుభము (యోగసాధన) ను చేయువాడు ఎవడైనా నికృష్టమైన గతిని పొందడు. తనను పుత్రుని రూపముగా విస్తరించుకున్నాడు అనే వ్యుత్పత్తిని బట్టి తాతః అంటే పుత్రుడు అని అర్థము. తండ్రియే పుత్రుని రూపములో ఉన్నాడు గనుక, తండ్రి కూడా తాతః అనబడును. శిష్యుడు కూడా పుత్రుడే అని చెప్పబడుచున్నాడు.

కానైతే ఈ యోగభ్రష్టునకు (ఈ క్రింది గతి) కలుగును ---

ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీస్సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ।। 41

యోగభ్రష్టుడు పుణ్యమును చేసినవారి (వారు పొందే) లోకములను పొంది నిత్యములైన (అనేకములైన) సంవత్సరముల కాలము నిరంతరముగా నివసించి, నియమనిష్ఠలు గల శ్రీమంతుల గృహమునందు జన్మించును.

యోగమార్గే ప్రవృత్తః సన్న్యాసీ సామర్థ్యాత్। **ప్రాప్య** గత్వా **పుణ్యకృతామ్** అశ్వమేధాదియాజినాం **లోకాన్,** తత్ర చ **ఉషిత్వా** వాసమ్ అనుభూయ **శాశ్వతీః** నిత్యాః **సమాః** సంవత్సరాన్ తద్భోగక్షయే **శుచీనాం** యథోక్తకారిణాం **శ్రీమతాం** విభూతిమతాం **గేహే** గృహే **యోగభ్రష్టః అభిజాయతే**।। 41

యోగమార్గమునందు ప్రవర్తిల్లిన సర్వసంగపరిత్యాగియైతే గాని యోగభ్రష్టుడు కాలేడు. కావున, యోగభ్రష్టుడు అనే పదముయొక్క సామర్థ్యమును బట్టి ఈతడు అట్టివాడని స్పష్టమగుచున్నది. ఆతడు అశ్వమేధము-రాజసూయము మొదలైన యాగములను చేసి గొప్ప పుణ్యమును చేసినవారియొక్క లోకములను పొంది, అంతేగాక అక్కడ నిత్యములైన (అనేకములైన) సంవత్సరములను నిరంతరముగా నివాససుఖమును అనుభవించును. ఆ భోగమునిచ్చిన పుణ్యము క్షయము కాగా, ఆతడు వేదవిహితమైన కర్మలను చేసే సంపన్నుల ఇంట్లో జన్మించును.

అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ।। 42

లేదా, బుద్ధిమంతులైన యోగుల వంశమునందే జన్మించును. ఇటువంటి జన్మ ఏదైతే గలదో, దీనిని ఈ లోకమునందు పొందుట నిశ్చయముగా మరింత (శుచి-శ్రీమంతుల ఇంట్లో జన్మకంటె) కఠినము.

అథవా శ్రీమతాం కులాద్ అన్యస్మిన్ **యోగినామ్ ఏవ** దరిద్రాణాం **కులే భవతి** జాయతే **ధీమతాం** బుద్ధిమతామ్। **ఏతద్ హి** జన్మ యద్ దరిద్రాణాం యోగినాం కులే **దుర్లభతరం** దుఃఖలభ్యతరం పూర్వమ్ అపేక్ష్య **లోకే జన్మ యద్ ఈదృశం** యథోక్తవిశేషణే కులే।। 42

లేదా, అంటే శ్రీమంతుల వంశముకంటె భిన్నమైన వంశమునందు, జన్మించును. దరిద్రులు మరియు బుద్ధి (బ్రహ్మజ్ఞానము) గలవారు (కర్మఠులు కారు) అగు యోగుల వంశమునందే జన్మించును. దరిద్రులైన యోగుల వంశమునందు జన్మించుట అనే ఈ జన్మ యేది గలదో ఇది పొందుటకు నిశ్చయముగా చాలా కఠినమైనది. పూర్వశ్లోకములో చెప్పిన జన్మతో పోలిస్తే, ఇటువంటి, అంటే పైన చెప్పిన విశేషణములు (దరిద్రత్వము, బుద్ధిమత్త్వము) గల యోగుల వంశమునందు, జన్మ యేది గలదో, ఇట్టి జన్మను పొందుట చాలా కఠినము.

అవతారిక : యస్మాత్ ---

ఏలయనగా ---

తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్ ।
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునందన ।। 43

అక్కడ గడచిన దేహము (జన్మ) నకు చెందిన జ్ఞానముతో సంయోగమును పొందును. కురువంశమును ఆనందింపజేసే అర్జునా! దాని వలన యోగసిద్ధి విషయమై మరల అధికముగా ప్రయత్నమును కూడా చేయును.

తత్ర యోగినాం కులే **తం బుద్ధిసంయోగమ్**, బుద్ధ్యా సంయోగం బుద్ధిసంయోగమ్, **లభతే పౌర్వదేహికమ్**, పూర్వస్మిన్ దేహే భవం **పౌర్వదేహికమ్। యతతే చ** ప్రయత్నం కరోతి **తతః** తస్మాత్ పూర్వకృతాత్ సంస్కారాద్ **భూయో** బహుతరం **సంసిద్ధౌ** సంసిద్ధినిమిత్తం హే **కురునందన।।**

అవతారిక : కథం పూర్వదేహబుద్ధి సంయోగః? ఇతి తద్ ఉచ్యతే ---

అక్కడ, అంటే యోగుల వంశమునందు, అట్టి గడచిన దేహము (జన్మ) నందు ఉండిన జ్ఞానముతోడి కలయికను పొందును. దాని వలన, అంటే గడచిన జన్మలో నిర్మితమైన సంస్కారము వలన, యోగసిద్ధి (సమ్యగ్దర్శనము) నిమిత్తముగా మరింత అధికముగా ప్రయత్నము (శ్రవణాదులు) ను కూడా చేయును. కురువంశమును ఆనందింపజేసే ఓ అర్జునా! 43

గడచిన దేహమునందలి బుద్ధి (యోగసంస్కారము, లేక జ్ఞానము) తోడి కలయిక ఎట్లు సంభవము? అన్నచో, ఆ విషయము చెప్పబడుచున్నది ---

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః ।
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ।। 44

ఏలయనగా, ఆతడు తన వశమునందు లేనివాడుగనే (యోగము వద్దనుకున్ననూ) ఆ పూర్వజన్మకు చెందిన అభ్యాసము చేతనే ముందుకు కొనిపోబడును. యోగమును తెలియగోరువాడు కూడా శబ్దము రూపములో ఉన్న బ్రహ్మ (వేదము, వేదముచే విధించబడిన కర్మల ఫలము) ను అతిక్రమించును.

యః పూర్వజన్మని కృతః అభ్యాసః సః **పూర్వాభ్యాసః, తేన ఏవ** బలవతా **హ్రియతే హి** యస్మాద్ **అవశః అపి** సః యోగభ్రష్టః। న కృతం చేద్ యోగాభ్యాససంస్కారాద్ బలవత్తరమ్ అధర్మాదిలక్షణం కర్మ తదా యోగాభ్యాసజనితేన సంస్కారేణ హ్రియతే। అధర్మః చేద్ బలవత్తరః కృతః తేన యోగజః అపి సంస్కారః అభిభూయతే ఏవ। తత్క్షయే తు యోగజః సంస్కారః స్వయమ్ ఏవ కార్యమ్ ఆరభతే। న దీర్ఘకాలస్థస్య అపి వినాశః తస్య అస్తి ఇతి అర్థః। **జిజ్ఞాసుః అపి** యోగస్య స్వరూపం జ్ఞాతుమ్ ఇచ్ఛన్ యోగమార్గే ప్రవృత్తః సన్న్యాసీ యోగభ్రష్టః సామర్థ్యాత్। సః **అపి** శబ్దబ్రహ్మ వేదోక్తకర్మానుష్ఠానఫలమ్ **అతివర్తతే** అపాకరిష్యతి। కిమ్ ఉత బుద్ధ్వా యోయోగం తన్నిష్ఠః అభ్యాసం కుర్యాత్? 44

ఏలయనగా, బలీయమైన ఆ పూర్వాభ్యాసము చేతనే ఆ యోగభ్రష్టుడు అవశుడైనప్పటికీ (ఏదేని వాసనాబలముచే యోగమును కోరకున్ననూ) యోగసాధనలో ముందుకు కొనిపోబడును. పూర్వజన్మలో చేయబడిన యోగాభ్యాసమేదైతే గలదో అది పూర్వాభ్యాసము. యోగాభ్యాసముయొక్క సంస్కారము కంటె మరింత బలీయమైన అధర్మము-కామనాప్రేరితము మొదలైన కర్మను చేయకున్నచో, అప్పుడు యోగాభ్యాసము నుండి పుట్టిన సంస్కారముచే ముందుకు కొనిపోబడును. యోగ సంస్కారముకంటె బలీయమైన అధర్మము చేయబడినచో, దానిచే యోగమునుండి పుట్టిన సంస్కారము కూడా తిరస్కరించబడి తీరును. కాని, ఆ అధర్మము క్షయము కాగానే, యోగమునుండి పుట్టిన సంస్కారము తనంత తానుగా కార్యమును ఆరంభించును (యోగభ్రష్టుని యోగాభ్యాసములో ముందుకు కొనిపోవును). యోగసంస్కారము (ప్రకటము కాకుండా) చాలా కాలము (దాగి) ఉన్ననూ, దానికి నాశము లేదు అని యర్థము. జిజ్ఞాసువు అంటే యోగముయొక్క స్వరూపమును తెలియగోరువాడు; అంటే, ప్రకరణముయొక్క సామర్థ్యమును బట్టి, యోగమార్గమునందు ప్రవర్తిల్లిన సర్వసంగపరిత్యాగియైన యోగభ్రష్టుడనియే అర్థము. అట్టి జిజ్ఞాసువు కూడా

శబ్దరూపమైన బ్రహ్మను, అంటే వేదమును, అంటే (లక్షణచే) వేదముచే విధించబడిన కర్మలను అనుష్ఠించుటచే కలిగే ఫలమును, అతిక్రమించును. ఎవడైతే యోగమును (యోగస్వరూపమును) తెలుసుకొని దానియందు నిష్ఠ గలవాడై అభ్యసించునో, అట్టివాడు శబ్దబ్రహ్మను అతిక్రమించునని వేరే చెప్పాలా?

అవతారిక : కుతః చ యోగిత్వం శ్రేయః? ఇతి ---

యోగియై ఉండుట చాల హితకరము అని చెప్పుటకు ఇంకో హేతువు ఏదనగా ---

ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్ ।। 45

అధికముగా ప్రయత్నమును చేయుచున్న యోగియైతే శుద్ధి చేయబడిన దోషములు గలవాడై అనేకములగు జన్మలచే యోగసిద్ధి (సమ్యగ్దర్శనము) ని పొందినవాడై పరమగతి (మోక్షము) ని పొందును.

ప్రయత్నాద్ యతమానః అధికం యతమానః ఇతి అర్థః। తత్ర **యోగీ** విద్వాన్ **సంశుద్ధకిల్బిషో** విశుద్ధకిల్బిషః సంశుద్ధపాపః అనేకేషు జన్మసు కించిత్ కించిత్ సంస్కారజాతమ్ ఉపచిత్య తేన ఉపచితేన అనేకజన్మకృతేన సంసిద్ధః **అనేకజన్మసంసిద్ధః తతో** లబ్ధసమ్యగ్దర్శనః సన్ **యాతి పరాం** ప్రకృష్టాం **గతిమ్** ।। 45

ప్రయత్నము వలన యత్నము చేయుచున్నవాడు అంటే అధికముగా ప్రయత్నమును చేయుచున్నవాడు అని యర్థము. ఆ యోగమార్గమునందు (ఆ ప్రయత్నమట్లుండ) వివేకజ్ఞానము గల ధ్యానయోగి పూర్తిగా కడిగివేయబడిన పాపములు గలవాడు అగును. ఆతడు అనేకములగు జన్మలయందు కొంచెము కొంచెము సంస్కారముల సమూహమును అధికముగా ప్రోగుచేసుకొని, అనేకజన్మలచే చేయబడిన ఆ సంస్కారముల సముదాయముచే గొప్ప సిద్ధి (చిత్తశుద్ధి) ని బడసినవాడు గనుక అనేకజన్మసంసిద్ధుడని చెప్పబడినాడు. ఆ సంస్కారసముదాయముచే ఆతడు సమ్యగ్దర్శనమును పొందినవాడై సర్వోత్కృష్టమైన గతి (మోక్షము) ని పొందును.

అవతారిక : యస్మాదేవం తస్మాత్ ---

ఈ విధముగా ధ్యానయోగము సర్వోత్కృష్టము గనుక ---

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః ।
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ।। 46

యోగి తపశ్శాలురకంటె గొప్పవాడు, (పరోక్ష) జ్ఞానులకంటె కూడా గొప్పవాడని అంగీకరించబడినాడు. యోగి కర్మనిష్ఠులకంటె కూడా గొప్పవాడు. కావున, ఓ అర్జునా! నీవు యోగివి కమ్ము.

తపస్విభ్యః అధికో యోగీ జ్ఞానిభ్యః అపి। జ్ఞానమ్ అత్ర శాస్త్రపాండిత్యమ్। తద్వద్భ్యః అపి **మతో** జ్ఞాతః **అధికః** శ్రేష్ఠః ఇతి। **కర్మిభ్యః**, అగ్నిహోత్రాది కర్మ, తద్వద్భ్యః **అధికో యోగీ**। విశిష్టో యస్మాత్ **తస్మాద్ యోగీ భవ అర్జున**।। 46

(ధ్యాన) యోగి తపశ్శాలురకంటె జ్ఞానులకంటె కూడా గొప్పవాడు. ఈ సందర్భమునందు జ్ఞానము శాస్త్రముల పాండిత్యము (బ్రహ్మాత్మైక్యజ్ఞానము కాదు). అది గలవారికంటె కూడా యోగి శ్రేష్ఠుడని (మహాత్ములచే) తెలియబడినాడు. కర్మ అంటే అగ్నిహోత్రము, వైశ్వదేవము మొదలైనది. అది గలవారికంటె యోగి గొప్పవాడు. యోగి (వీరందరికంటె) విశేషము గలవాడు గనుక, ఓ అర్జునా! నీవు యోగివి కమ్ము.

యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ।। 47

ఎవడైతే నన్ను పొందిన (నాయందు లగ్నమైన) అంతఃకరణముతో శ్రద్ధ గలవాడై నన్ను భజించునో, ఆతడు యోగులందరిలో కూడా అతిశయించిన సమాధానము గలవాడు (శ్రేష్ఠుడు) అని నా అభిప్రాయము.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే ధ్యానయోగో నామ షష్ఠోऽధ్యాయః ||

యోగినామ్ **అపి** **సర్వేషాం** రుద్రాదిత్యాదిధ్యానపరాణాం మధ్యే **మద్గతేన** మయి వాసుదేవే సమాహితేన **అంతరాత్మనా** అంతఃకరణేన **శ్రద్ధావాన్** శ్రద్దధానః సన్ **భజతే** సేవతే **యో మాం సః మే** మమ **యుక్తతమః** అతిశయేన **యుక్తో మతః** అభిప్రేతః ఇతి|| 47

ఎవడైతే వాసుదేవుడను (సర్వవ్యాపకమగు సచ్చిదాత్మ) అగు నాయందు ఏకాగ్రమైన అంతఃకరణముతో శ్రద్ధ గలవాడై నన్ను భజించునో, అట్టి ధ్యానయోగి రుద్రులు, ఆదిత్యులు, వసువులు మొదలైన రూపములను ధ్యానించుటయందు నిమగ్నులైన యోగులందరిలో అతిశయించి శ్రేష్ఠుడగు యోగి అని నా అభిప్రాయము (సిద్ధాంతము). ధ్యానయోగము ముగిసినది.

శ్రీమద్భగవద్గీతకు శ్రీమచ్ఛంకర భగవత్పాదుల భాష్యమునకు స్వామి తత్త్వవిదానంద సరస్వతి చేసిన తత్త్వప్రకాశిక అనే వివరణాత్మకమగు అనువాదములో ఆరవ అధ్యాయము ముగిసినది (6).

* * * * *